ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 5, 2010

పదకొండవ సమావేశము, సంపుటము III, నంబరు.1

విరోధినామ సంవత్సర పాల్గుణ బ.5

**FRIDAY, THE 5TH MARCH, 2010**

**ELEVENTH SESSION, VOLUME III, NO.1**

**14 PHALGUN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.


**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## శుక్రవారం, మార్చి 5, 2010

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. అర్జీల సమర్పణ ః

4. సభా సమక్షంలో పెట్టిన పత్రం ః

7. 2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం ః

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు**
**2010, మార్చి 5 వ తేది, శుక్రవారం**
**పదకొండవ సమావేశపు పదమూడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

(సభ ప్రారంభం కాగానే శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, శ్రీ చేరుపల్లి సీతారాములు, శ్రీ బి. మోహన్ రెడ్డి తదితరులు లేచి తమ, తమ స్థానాలలో నిలబడి ముందుగా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పై చర్చించాలని పట్టుపట్టారు.)

The adjournment motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the need to adopt a resolution requesting the central government to provide 33 1/3 reservations to backward classes in legislative bodies and also to make suitable amendments in the Constitution has been disallowed.

The adjournment motion given notice of by Sri Puvvada Nageshwara Rao Garu and others regarding the lock up death of Sri A. Santosh, aged 24 years at Kanchanbagh police station, Hyderabad and action taken against the concerned has been disallowed.

The adjournment motion given notice of by Sri Ch. Sitaramulu Garu regarding the problems of rural employment field assistants with regard to payment of wages including PF, ESI and other benefits has been disallowed.

The adjournment motion given notice of by Sri B. Mohan Reddy Garu and others regarding the need to make a statement by Home Minister on regulation of traffic jams in Hyderabad has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : సార్, బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో రెండుసార్లు తీర్మానం పాస్ చేశారు. శాసనమండలిలోకూడా తీర్మానం చేయాలని గత సమావేశాలలో కూడా మేము ఇన్‌సిస్ట్ చేయడం జరిగింది. ప్రభుత్వం తీర్మానం పాస్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ, ఇప్పటివరకు కౌన్సిల్ నుండి ఒక అభ్యర్థన కూడా లేకుండా పోయింది. కనీసం ఇవాళైనా పెడితే బాగుంటుంది. చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలనేది మన డిమాండ్. కేంద్రమంత్రి మొయిలీ గారు కూడా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ప్రిలిమనరీగా రాజ్యాంగ సవరణ చేసినట్లైతే ఈ మధ్యకాలంలోనే మహిళలకు ఇచ్చినట్లుగా బిసిలకు, మైనారిటీలకు ఇవ్వడం జరుగుతుందని లా మినిస్టరు గారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. కాబట్టి మన వైపునుండి తీర్మానం పెట్టడానికి ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఇది పాలసీ విషయం .సిఎం గారు, సంబంధిత మంత్రిగారు ఉంటారు కాబట్టి మనం బిఏసిలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుందాము. Let us discuss the subject in the B.A.C., meeting and come out with the resolution.

శ్రీ దాడి వీరభద్రరావు ః అది ఎప్పుడవుతుంది సార్? ప్రస్తుతం ఇది బర్నింగ్ టాపిక్. ఇవాళ తీర్మానాన్ని ప్రతిపాదించమనండి . శాసన సభలో పెట్టారు. చంద్రబాబునాయుడుగారు, రాజశేఖరరెడ్డిగారు గతంలో ఒక పర్యాయం తీర్మానం పెట్టడం జరిగింది. రోశయ్యగారిని కూడా పెట్టమనండి.

మిస్టర్ ఛైర్మన్ ః సీఎం గారితో మాట్లాడి చెబుతాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః థాంక్యూ సార్.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) ః పదేపదే పోలీసు ప్రవర్తన మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తోంది. పోలీసు ఎక్సెస్ కనిపిస్తోంది. నిన్న కాంచన్‌బాగ్ పోలీసు స్టేషన్‌కు 14 సంవత్సరాల వయస్సుగల సంతోష్ అనే పిల్లవాడిని తీసుకువెళ్లారు. శవమై తిరిగి వచ్చాడు. ఇటువంటి ఘటనలు పదే పదే జరుగుతున్నాయి. వీటిని ఆపు చేయడం కోసం మనం రెగ్యులర్ ప్రొసీజర్‌ను ఆపుజేసి అయినా సరే, చర్చకు అనుమతిస్తే పోలీసు ఎక్సెస్‌ను ఆపుచేసి ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్రతికే హక్కుని కాపాడినవాళ్లమవుతాము కాబట్టి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దయచేసి అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: You come in another form, I will allow it so that you can debate the same in the House.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఉపాధి హామీ పథకంలో కొన్ని వేల మంది ఫీల్డు అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. వాళ్ల తాలూకు కొన్ని సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం వేతనాలు పెంచుటకు గాను 2005వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక జీవోను జారీ చేయడం జరిగింది. కానీ, ఆ వేతనాలను పెంచడంలేదు. 2008 ఆగష్టులో ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు కావడం లేదు. ప్రభుత్వం హామీలు ఇస్తోంది కానీ అమలు చెయ్యడం లేదు. ఈ విషయంలో తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ విషయాలను చర్చించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: You come either in the form of SNQ or in some other form. I will allow it.

శ్రీ బి. మోహన్ రెడ్డి (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్) ః అధ్యక్షా, జంట నగరాలలో విపరీతమైన ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ జామ్‌ను నివారించడానికి ఏ విధంగా చేస్తారో హోంమినిస్టర్‌గారు చెప్పాలి. నిన్న గాక మొన్న శాసనమండలి సభా కార్యక్రమాలు అవగానే అసెంబ్లీ నుండి రవీంద్రభారతి వరకు వాహనాలు ఆగిపోయాయి. ఇక్కడనే కాదు, ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట ఇదే విధంగా జరుగుతోంది. మంత్రులకు, అధ్యక్షులైన తమకు ఎస్కార్ట్ ఉంటుంది, సైరన్ మోగగానే మీకు దారి దొరుకుతుంది. కానీ సామాన్యులకు మాత్రం చాలా ఇబ్బందిగా ఉంటోంది.

ఒకరోజు, ఒక పూట అంటే ఫరవాలేదుగానీ, ప్రతిరోజు అంటే కష్టమవుతోందిసార్. దీనిపైన ఒక ప్రణాళిక తయారు చేసుకొని సరిచేయడానికి తగు ప్రయత్నం చేయాలి. అందుకు చర్చించడానికి అవకాశమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : వీటన్నింటి మీద గతంలో మనం ఈ సభలో చర్చించడం జరిగింది. This subject cannot be discussed in the form of adjournment motion. You can come in the form of S.N.Q.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు</u>

<u>**జి.హెచ్.ఎం.సి. లో నిధుల దురుపయోగం**</u>

ప్రశ్న నెం. 111 (3593)

సర్వశ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కటి (అసెంబ్లీ), పొగాకు యాదగిరి (అసెంబ్లీ), పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం);

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) 2007-08, 2008-09 సంవత్సరాలకు గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనులో రూ.100కోట్లు ఖర్చు చేసి, దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) ఈ విషయంలో ఏదైనా విచారణను నిర్వహించడం జరిగిందా;

ఇ) ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత;

ఈ) అట్టి దుర్వినియోగం పై, నిధుల దుర్వినియోగం మరలా జరగకుండా నివారించేందుకు తీసుకున్న చర్య ఏమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి) :

అ) లేదండీ.

ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI IBRAHIM BIN ABDULLAH MASQUATI:

جناب ابراہیم بن عبداللہ مسقطی: منسٹر صاحب نے کہا کہ تمام سوالات کا جواب ''نہیں'' ہے۔ میں آپ سے یہ پوچھنا چاہتا ہوں کہ جب ایس پی سنگھ صاحب کمشنر تھے، اس وقت ٹرانسپورٹ کے اندر کتنا غبن ہوا تھا اور انہوں نے کتنوں کو معطل کیا تھا؟ اس کے علاوہ اس وقت کچھ ٹرانسپورٹ آفسرس تھے جن کو معطل کر دیا گیا تھا اور باقی لوگوں کو چھوڑ دیا گیا تھا، یہ بول کر کہ اس معاملہ میں enquiry چل رہی ہے اور ان کو بھی عنقریب ہم معطل کر دیں گے، ان کو بھی نوکری سے برخواست کر دیں گے، مگر آج تک کسی کو بھی نوکری سے نہیں نکالا گیا، سوائے ایک ٹرانسپورٹ آفسر کے جو کڑوڑہا روپے maintenance اور ڈیزل کے اندر گھپلا کیا تھا۔ کبھی maintenance بول کر، کبھی ڈیزل بول کر، ۲۰ کڑوڑ روپئے ایک ہی وقت کھا گئے، اور ۴۰ کڑوڑ ایک اور وقت کھا گئے، اتنی رقم کیا آپ نے maintenance کے لئے لگائی؟ کیا ان کے پاس اس کا کوئی ریکارڈ موجود ہے؟ آفسرس کے علاوہ کلرکس اور U.D.Cs. کے استعمال کے لئے بھی vehicles دی جا رہی ہیں، جس کو کمشنر صاحب نے بند کر دینے کا حکم دیا تھا اور کہا تھا کہ ان لوگوں کو یہ سہولت نہیں دی جانی چاہئے، لیکن آج بھی چور دروازے سے پوری گاڑیاں ان کے استعمال میں موجود ہیں۔ آپ کے رکارڈ میں بتلا رہے ہیں کہ ایک گاڑی آپ کے پاس صرف تین کلومیٹر فی لیٹر چلتی ہے۔ Leyland اتنی بڑی گاڑی چار کلومیٹر فی لیٹر چلتی ہے، اور اسی طرح دس ٹائروں والی گاڑی ایک لیٹر میں چار کلومیٹر جاتی ہے، اور یہاں آپ کہہ رہے ہیں کہ آپ کی چھوٹی گاڑیاں صرف تین کلومیٹر فی لیٹر ہی چلتی ہیں۔ اس طرح سے آپ کے محکمہ والے پورا ڈیزل کھا رہے ہیں اور بلدیہ کے پورے پیسے maintenance میں چلے جا رہے ہیں۔ میں آپ سے یہی پوچھنا چاہتا ہوں کہ محکمہ ٹرانسپورٹ میں یہ جو غبن ہو رہا ہے، وہ کیوں ہو رہا ہے؟

ڈی ناگیندر صاحب: مسقطی صاحب آپ بہت طویل گفتگو کر رہے ہیں۔

جناب ابراہیم بن عبداللہ مسقطی: ارے صاحب! میری بات لمبی نہیں ہے، چھوٹی ہے۔ میں اس کو لمبا کر کے اس لئے کہہ رہا ہوں تا کہ اچھی طرح سمجھ میں آجائے۔ اگر میں بولتا تو Contractors کی بے قاعدگیوں پر بولتا، کہ کیا اس سلسلہ میں کیا ہو رہا ہے۔ کون کون کتنے پیسے کھا رہے ہیں، وہ میں آپ کو بتاتا۔ ہمارا کہنا یہ ہے کہ یہ قوم کا روپیہ ہے، پبلک کا روپیہ ہے، اس کی safety کو یقینی بنانا، یہ آپ کا کام ہے۔

ఉ. 10.10

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, 2007-08, 2008-09 సంవత్సరాలలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌కి సంబంధించి ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌లో కొన్ని అవకతవకలు జరిగాయని, వీటిపైన కమీషనర్ గారు విచారణ చేయడం, కొంతమంది అధికారుల మీద చర్యలు తీసుకోవడం, కొంతమంది మీద చర్యలు తీసుకోకుండా నిలిపి వేయడం మొదలైన విషయాలన్నీ, గౌరవ సభ్యులు ప్రస్తావన చేయడం జరిగింది. గతంలో ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్‌లో ఫ్యూయల్ ఎఫిషిఎన్సీ పైన, మెయిన్‌టెనెన్స్ పైనా, కొన్ని అభియోగాలు పత్రికా ముఖంగా ప్రచురితం కావడం జరిగింది. అలా వచ్చినటువంటి దాన్ని కూడా అప్పుడున్నటువంటి గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ గారు ఎంక్వైరీ చేయడం కూడా జరిగింది. డీజిల్, పెట్రోలులో కొంత షార్టేజ్ వచ్చిందని, డిప్యూటీ

ఈ.ఈ.ని సస్పెండ్ చేసి, అతని మీద తగిన చర్య తీసుకోవడం జరిగింది. అలాగే చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఒకరిని ఆ సెక్షన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయడం కూడా జరిగింది. అనంతరం ఇటువంటివి పునరావృతం కాకూడదనే ఉద్దేశ్యంతోనే, గ్రేటర్ హైదరాబాదులో చాలా రిఫార్మ్స్ తీసుకోవడం జరిగింది. ఈ రిఫార్మ్స్ ఈ రోజు అమలులోకి వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం 9 రిఫార్మ్స్‌ని చేపట్టడం జరిగింది. ఈ రిఫార్మ్స్ వల్ల, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌లో ఖర్చుని కూడా పరిమితం చేయడం, ఎలాంటి దుర్వినియోగం భవిష్యత్తులో జరగకూడదనే ఉద్దేశ్యంతోనే గ్రేటర్ హైదరాబాదు ఈ చర్యలన్నింటినీ చేపట్టడం జరిగింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో రేషనలైజేషన్‌లో కానీ, రిఫార్మ్స్ వల్ల కానీ, హైదరాబాద్ కార్పొరేషన్ ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్‌లో ఇటువంటి అభియోగాలకు తావు లేకుండా, పరిపాలన జరుగుతోంది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 969 వాహనాలు ఉన్నాయి. అందులో 224 వాహనాలను అద్దెకు తీసుకున్నారు. మిగిలినవి 745 వాహనాలు. 745 వాహనాలకు 2007-08, 2008-09 సంవత్సరాలలో రూ.100 కోట్లు రిపేర్లకు ఖర్చు పెట్టారు. ఈ రూ.100 కోట్లు పెడితే, 745 వాహనాలు క్రొత్తవి కొనవచ్చు. ఈ రూ.100 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందా లేదా అనే విషయం తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే వంద కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగిన దానిమీద ఒక అడిషనల్ కమీషనర్‌ని కూడా సస్పెండ్ చేసిన మాట వాస్తవమేనా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ కార్పొరేషన్‌లో హెవీ వెహికల్స్, లైట్ వెహికల్స్, అదర్ వెహికల్స్ అని మూడు విభాగాలు ఉన్నాయి. ఈ మూడు విభాగాలలో ఉన్న వాహనాలకి మెయిన్‌టెనెన్స్ చేయడం జరుగుతూ ఉంటుంది. డీజిల్ వెహికల్స్‌కి సంబంధించిన మెయిన్‌టెనెన్స్ ఖాతా మనదగ్గరకు రాదు. ఎవరైతే రెంట్‌కి ఇస్తారో, వాళ్లే చేసుకుంటూ ఉంటారు. దీనిలో నిధుల దుర్వినియోగం అయ్యిందనే విషయం పత్రికలలో వచ్చిన వెంటనే, దీనిమీద మా కమీషనర్ గారు, సీనియర్ ప్రిన్సిపుల్ సెక్రటరీ స్థాయిలో ఉన్నటువంటి అధికారి స్పెషల్ కమీషనర్‌గా విచారణ చేయడం జరిగింది. విచారణ చేసే ప్రక్రియలో ఏవైనా అడ్డుకులు వస్తాయేమోననే ఉద్దేశ్యంతోనే అక్కడ ఉన్నటువంటి డిప్యూటీ ఈఈని, ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్‌లలో ఒకరిని ట్రాన్స్‌ఫర్ చేయడం, మరొకరిని సస్పెండ్ చేసి, విచారణ చేయడం జరిగింది. ఈ విచారణ జరిగే సందర్భంలో లోకాయుక్త కూడా విచారణ చేసింది. లోకాయుక్త విచారణ చేసి, వాళ్లు ఒక ఆర్డర్ కూడా పాస్ చేయడం జరిగింది. ఆ ఆర్డర్ కంటెంట్ రెండు లైన్లు మాత్రమే తమ ద్వారా వినిపిస్తాను. "In view of the above, the press report cannot be considered to be proper and just and the complaint is closed as devoid of merit." లోకాయుక్త గారు పత్రికలలో వచ్చినది, విచారణ జరిపినది చూసి, మా దగ్గర నుంచి సమాచారం తీసుకున్న తరువాత, ఇదంతా కూడా విచారణ చేసి ఇందులో ఎలాంటి పొరపాటు లేదని, వారు ఆ ఫైల్‌ని క్లోజ్ చేసి, మాకు ఆర్డర్ కూడా పంపడం జరిగింది. కాబట్టి దీనిలో వాస్తవాలు ఉన్నాయా, లేదా అనే విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ చేసింది. దీనిలో ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిచెయ్యాలనే ఉద్దేశ్యంతోనే, తరువాత తీసుకున్న అనేక రకాల రిఫార్మ్స్ వల్ల ఈరోజు మళ్ళీ మళ్ళీ ఇలాంటి అభియోగాలు గానీ, పొరపాట్లు గానీ, జరగకుండా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఆ విధంగా హైదరాబాద్ కార్పొరేషన్, పరిపాలనలో కూడా ఈ రిఫార్మ్స్‌ని అమలు చేయడం జరుగుతోంది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, 2007-08, 2008-09లో వంద కోట్ల రూపాయలు రిపేర్లకు సంబంధించిన విషయం సబబని ప్రభుత్వం చెప్పదలచుకున్నదా అని నేను సూటిగా తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఇలా వంద కోట్ల రూపాయలు తప్పు జరిగిందని పత్రికలలో అభియోగాలు వచ్చాయి. వచ్చిన దాని మీద విచారణ చేశాము. విచారణలో ఎలాంటి పొరపాట్లు జరగలేదు. అందుకని దీనిమీద లోకాయుక్త విచారణలో కూడా ఇది ఋజువు కాలేదన్న విషయాన్ని తమ ద్వారా గౌరవ సభకు తెలియజేశానే తప్ప, దీనిలో ఏదో నేను దాపరికంగా దాచిపెట్టాలనో, మరొకటో చెయ్యాలని నా ఉద్దేశ్యం కాదు.

<u>చేనేత వస్త్రాల కొనుగోలు</u>

ప్రశ్న నెం.112 (3516)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్);

గౌరవనీయులైన ఆరోగ్యశ్రీ, 104,108 సేవలు వైద్య మౌలిక సదుపాయాల కల్పనల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వైద్య, ఆరోగ్య శాఖ కేవలం చేనేత వస్త్రాలనే కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ ఉత్తరువులను ఉల్లంఘిస్తూ లేపాక్షి, సెరీఫెడ్, ఖాదీ బోర్డు, ఎన్‌టిసి వంటి వాటి నుండి వస్త్రాన్ని కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఆరోగ్యశ్రీ, 104, 108 సేవలు వైద్య మౌలిక సదుపాయాల కల్పనల శాఖ మంత్రి (శ్రీ పితాని సత్యనారాయణ):

అ) లేదండీ.
ఆప్కో, ఆంధ్రప్రదేశ్ ఖాది, గ్రామీణ పరిశ్రమల బోర్డు (ఏపికె అండ్ విఐబి), భారత జాతీయ సహకారర వినియోగదారుల సమాఖ్య లిమిటెడు (ఎన్‌సిసిఎఫ్ (ఐ) లిమిటెడు) నుండి అవసరమయిన ఆకుపచ్చ వస్త్రాలు, లైవరి క్లాత్, నారతో నేసిన వస్త్రాలను సేకరించడమవుతున్నది. నిర్ణీత కాలవ్యవధి లోపల సరఫరా చేయడంలో సదరు సంస్థలు వైఫల్యమయిన సందర్భాలలో హైదరాబాదులోని పట్టు ఉత్పత్తిదారులు, సిల్క్, నేతకారుల సహకార సంఘాల లిమిటెడు (సెరీఫెడ్) నుండి ఆ వస్త్రాలను సేకరించడమవుతుంది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బూదాటి రాధా కృష్ణయ్య : అధ్యక్షా, చేనేత కార్మికుల యొక్క దుస్థితి ఈ రాష్ట్రంలో ఎగతాళిగా ఉన్నదనే విషయం మనవి చేస్తున్నాను. ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకోవాలని, ప్రభుత్వ సంస్థలన్నీ టిటిడి దగ్గర నుంచీ క్రింది వరకు అన్ని సంస్థలు కూడా చేనేత ఉత్పత్తులనే కొనాలి, హాస్టల్ పిల్లలకు కూడా కొనాలని జీవో ఇష్యూ చేసిన సందర్భంలో సంబంధిత శాఖలో అవి అందుబాటులో లేవు కాబట్టి, మేము బయట కొన్నామని సమాధానం చెప్పడం జరిగింది. మరి ప్రభుత్వం జీవోలు ఎందుకు ఇచ్చినట్లు? రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు క్లియర్‌గా ప్రతి గవర్నమెంట్ డిపార్టు మెంట్ కూడా, చేనేత ఉత్పత్తులు కొనాలని జీవోలు ఇవ్వడం జరిగింది. ప్రతిసారీ చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరిగినప్పుడల్లా చర్యలు తీసుకుంటున్నామని చెపుతున్నారు. గతంలో వీటికి సంబంధించి ఒక ప్రశ్న అడిగితే, దానికి అక్కడ అవైలబిలిటీ లేదు కాబట్టి కొన్నాము అన్నారు. మళ్ళీ ఇప్పుడు మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ వాళ్లు కొంటున్నారంటే, అవైలబిలిటీ లేదు కాబట్టి కొన్నామంటున్నారు. నేను ఒక ప్రశ్న తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను అవైలబిలిటీ లేదు అనడానికి మీ దగ్గర నిదర్శనం ఏమైనా ఉందా? ఆప్కో వాళ్ళకి మీరు ఇండెంట్ ఇచ్చారా? ఇండెంట్ ఇచ్చిన తరువాత ఆప్కో వాళ్లు మేము సప్లై చెయ్యలేమని మీకు సర్టిఫై చేశారా? ఇక రెండవది, మీరు కొన్నటువంటి బట్టకు డబ్బులు చెల్లించారు. అంటే చేనేత వస్త్రాలకు రేటు చెల్లించారా, మిల్లు వస్త్రాలకు రేటు చెల్లించారా ఈ అంశాలను తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, సభ్యులు అడిగిన దానికి ప్రభుత్వ జివో నెం . 579, తేది 29.6.2002 నాడు దీనికి సంబంధించి ఆప్కో లైనింగ్ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసేందుకు జివో ఇస్యూ చేశారు . గ్రీన్ క్లాత్ ఖాది గ్రామోద్యోగ పరిశ్రమ నుండి, ఎపికె ఐ బి నుండి కొనుగోలు చేయాలని నిర్ణయించడం కూడా జరిగింది . ఈ క్లాత్ కొనే సందర్భంలో మరొక రెండు సంస్థలు ఎన్‌సిసి, సెరిఫ్యాబ్ అనే కేంద్రప్రభుత్వ సంస్థలను కూడా ప్రభుత్వం ఇన్‌క్లూడ్ చేసింది . 2008 లో ఆప్కో సప్లయి చేయలేము, ప్రభుత్వం బాకీపడింది అందువలన చేయలేమని వారంటేనే సెరిఫెడ్, ఎన్‌సిసి నుండి కొనుగోలు చేశాము తప్ప ఆప్కోనుండి తీసుకోకుడదని కాదు . రు . 3 కోట్లు చిల్లర ఆప్కోవారికి ప్రభుత్వం బాకీ ఉంది . బాకీ ఉంటే సప్లయి చేయలేమని చెప్పిన తరువాత ఆ సంస్థల నుండి కొనడం జరిగింది . అంతేకాని, ఆప్కో నుండి కొనకూడదు, వారికి వెసలుబాటు సౌకర్యం కల్పించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కాదు . ప్రభుత్వ రెండవ జివో ప్రకారం వారు కూడా అర్హత కలిగివున్నారు, ఎపి హెచ్ ఎం ఐ డి సి ని సప్లయిదారుగా రాష్ట్రప్రభుత్వం గుర్తించడం జివో నెం . 934, తేదీ 10 . 8 . 2006 నాడు ఇస్యూచేసిన జివో ప్రకారం వారిని సప్లయిదారులుగా చేర్చడం వలన కొనడం జరిగింది తప్ప ఆప్కో నిరాకరించిన తరువాతే కొనడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఏ రేటు ప్రకారం చెల్లించారు అని అడిగాను . ఆప్కో చేయలేదు అని చెప్పింది అన్నారు. ఆల్‌రడీ డబ్బులు రావాలి కాబట్టి చేయాలని అంటున్నారు . గవర్నమెంట్ నుండి పేమెంట్ డ్యూ ఉందని చెప్పారు ఇది రీజనబుల్ సమాధానమా ? ఆప్కో నుండి డబ్బులు రావాలి కాబట్టి ఇవ్వలేదు కాబట్టి ఆప్కో నష్టాలలో ఉంది కాబట్టి వారికి ఎడ్వాన్స్ ఇచ్చి, ఆప్కో నుండి తెచ్చి చేనేత కార్మికులను కాపాడాల్సిన బాధ్యత ఉంది .

మిస్టర్ ఛైర్మన్ః మీరు ఎక్కువ మాట్లాడితే సమాధానం ఎక్కువ రాదు .

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ః అధ్యక్షా, చేనేత కార్మికులంటే ఎప్పుడూ సమాధానం రాదు. మీరన్నా కనీసం దయచేసి మా రిస్క్‌కు రావాలని కోరుతున్నాను. రూ.15 పవర్‌లూం ఉంటే రూ. 20 చేనేత వస్త్రానికి మీటరు వంతున ఉంటే పవర్‌లూం నుండి తీసుకున్న వస్త్రాలకు రూ. 21 వంతున ఇవ్వడం జరిగింది . ఆ విధంగా చెల్లిస్తారా ?

మిస్టర్ ఛైర్మన్ః అధ్యక్షా, చట్టం చేసినపుడు, ఎక్స్‌ప్లనేషన్ కామెంట్ రీజనబుల్‌గా రాస్తారు . సప్లిమెంట్ సూటిగా అడిగితే వస్తుంది .

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, చేనేతవస్త్రాలు ఖరీదు చేయాలని ప్రభుత్వ నిబంధనలలో ఉన్నపుడు పవర్‌లూమ్స్‌పైన తయారుచేసినవి కొనుగోలు చేయడానికి కారణం ఏమిటి ? ఇది ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు కాదా ? సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పితాని సత్యనారాయణ ః సర్, రాధాకృష్ణయ్యగారు రేటు గురించి అడుగుతున్నారు . నా దగ్గర ప్రస్తుతం ఏ రేటుకు కొన్నారనే డీటెయిల్స్ లేవు . సభ్యులకు రేట్లు వివరాలు మీ ద్వారా అందజేయడం జరుగుతుంది . వారు సప్లయి చేయలేమని చెప్పిన తరువాతనే ఇతర ఖాతాదారుల నుండి కొనుగోలు చేశామన్నది రికార్డుల ప్రకారంగా ఉన్న వాస్తవం .

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ః అధ్యక్షా, ఆప్కో ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వం జివో ఇచ్చింది . మా దగ్గర డబ్బులు లేవని సప్లయి చేయలేమని అని ఉంటారు . దానికి ప్రత్యామ్నాయంగా కార్యక్రమాలు తీసుకోవాలి గానీ పవర్‌లూమ్స్ నుండి తీసుకుంటే, జివో ఇచ్చిన పర్పస్ ఎందుకు ? దీనివలన రాష్ట్రప్రభుత్వ ఆశయం నెరవేరినట్లు కాదు .

శ్రీ పితాని సత్యనారాయణ ః సెరిపెడ్ ప్రభుత్వ సంస్థ కాదని అనడంలేదు .

శ్రీ చేరుపల్లి సీతారాములు ః చేనేత వస్త్రాలు కొనాలని అంటే, ప్రభుత్వం వాటిని వదిలిపెట్టి పవర్‌లూమ్స్ వద్ద కొంటే చేనేతకు రక్షణ లేదు .

శ్రీ పితాని సత్యనారాయణ ః అధ్యక్షా, రికార్డు ప్రకారం పవర్‌లుమ్ కొన్నట్లుగా ఉంది తప్ప హ్యాండ్‌లూం కొన్నట్లుగా లేదు. దీనిని వెరిఫై చేసి వివరాలు ఏది కొన్నారనేదానిని సీతారాములుగారికి కూడా మీద్వారా తెలియజేస్తాను .

(INTERRUPTIONS)

MR. CHAIRMAN: The Minister has said that he would verify the information and furnish the copy to you.

**జి.హెచ్.ఎం.సి. వారిచే ఆస్తి పన్ను పెంపు**

ప్రశ్న నెం. 113 (4010)

డా . కె . నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) :

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్‌లో ఆస్తిపన్నును పెంచేందుకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;
ఆ అయితే, ఆ వివరాలేమిటి ?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) :

అ లేదండీ .
ఆ ఆస్థిపన్ను హేతుబద్ధం చేసేందుకు గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను కమీషనరుకు అధికారం ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను కమీషనరు ఒక ప్రతిపాదన సమర్పించారు. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది .

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నేను అడిగిన ఎ ప్రశ్నకు లేదని సమాధానం వచ్చింది. ఈ మూడు సంవత్సరాలలో ఎ–లేదు, బి–ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. పెంచే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా, వివరాలు చెప్పండి అంటే వివరాల హేతుబద్ధత గురించి చెప్పారు. ఏదన్నా సమాధానం ఎ కాకపోతే, బి అయినా రైటు ఉండాలి. రెండూ రైట్ అంటే ఎట్లా ? ప్రభుత్వం హేతుబద్ధత పేరుమీద ఆస్తిపన్ను పెంచే ఆలోచనతో ఉందని సందేహం కలుగుతున్నది. ఇది నిజమా? కాకపోతే కారణం ఏమిటి ? మంత్రిగారు హేతుబద్ధతకు అవసరమైన ప్రక్రియలో భాగంగా ఆస్తిపన్ను పెంచమని హామీ ఇస్తారా ? మంత్రిగారు 100 శాతం ఆస్తిపన్ను పెంచుతున్నారు, 50 శాతం కమర్షియల్ కు పెంచాలనే ఆలోచన ఉన్నట్లు పత్రికలలో వచ్చింది మంత్రిగారు లేదని అంటే దానిని ఖండిస్తారా ? కమీషనర్ తనకు అధికారం కావాలని ప్రతిపాదన పంపారా? రాజ్యాంగస్ఫూర్తితో ఎన్నికయిన కార్పోరేషన్ అధికారంలో ఉండగా కమీషనరుకు అధికారం ఉంటుందా? చివరగా రాజ్యాంగంలో 74వ సవరణ ప్రకారం, ఇది రాష్ట్ర జనాభాలో 10 శాతానికి సంబంధించింది . రాజ్యాంగస్ఫూర్తి ప్రకారం స్టేట్ ఫైనాన్స్ కమీషన్ 74 సవరణ ప్రకారం ఏర్పాటుచేశారు . సెకండ్ ఫైనాన్స్ కమీషన్ మునిసిపాలిటీలకు 39 శాతం నిధులు ఇవ్వాలని చెప్పింది . వాటిని ఇచ్చారా ? నేషనల్ హైవేస్‌కు 95 శాతం ఇవ్వాలని చెప్పింది . ఇస్తున్నారా ? ప్రాపర్టీ ట్యాక్స్‌కు కాంపెన్సేషన్ ఇవ్వాలని చెప్పింది ఇస్తున్నారా ? ఇవ్వకుండా హేతుబద్ధత ఏమిటి ? జిహెచ్ఎంసికి కట్టే ట్యాక్స్‌లు స్టాట్యుటరీగా ఇస్తున్నారా ? చెప్పండి .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, పెద్దలు నాగేశ్వర్‌గారు అడిగినట్లు ఎ ప్రశ్నకు లేదు . కార్పొరేషన్‌లో ఆస్తిపన్ను పెంచే ప్రతిపాదన ఉందా అంటే లేదండీ అని చెప్పాను . రెండవదాంట్లో వివరాలు అడిగారు. పెంచే ప్రతిపాదన ఉన్నదా అన్నారు. ప్రభుత్వానికి అధికారం లేదుగానీ రిఫరెన్స్

చేయాలని జిహెచ్ఎంసి రాష్ట్రప్రభుత్వానికి ఉత్తరం రాయడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇంకా ఎలాంటి ఉత్తర్వులు రాష్ట్రప్రభుత్వం నుండి జిహెచ్ఎంసికి విడుదల కాలేదు. అయితే పెద్దలు నాగేశ్వర్‌గారు అడిగారు. మునిసిపలు కార్పోరేషన్‌లో 100 శాతం ట్యాక్స్ పెంచడానికి మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కమీషనర్‌గారు 50 శాతం పెంచడానికి పర్మిషన్ ఇచ్చారు అన్నారు. అలాంటి ప్రకటన నేను రాష్ట్రప్రభుత్వ పరంగా ఏనాడు చేయలేదు. ట్యాక్స్ పెంచుకునే అధికారం పూర్తిగా మునిసిపలు కార్పొరేషన్ పరిధిలో ఉంటుంది. అందులో ఇపుడు గ్రేటర్ హైదరాబాద్‌కు ఎలక్టెడ్ బాడీకి ఉంది . వారు పన్నులు ఏ మేరకు రాబట్టుకోవాలో, ఏ విధంగా పెంచుకోవాలో ఈ ప్రక్రియ అంతా వారి పరిధిలో ఉంటుంది తప్ప ప్రభుత్వ పరిధిలో లేదు . నేను పెంచుతున్నానని పత్రికలలో వచ్చిన మాట అవాస్తవం. అది నా స్టేట్‌మెంట్ కాదు .

ఉ. 10.30

మరొక విషయం ఏమిటంటే, గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను రాకముందు రాష్ట్రంలో వున్న పురపాలక శాఖలలో ఆస్తి పన్నును శాస్త్రీయ పద్ధతిలో తీసుకునే ఒక ప్రక్రియ 1993లో ప్రారంభమైంది. 1993లో వచ్చిన ఆ ఆదేశాలు రాష్ట్రంలో వున్న అన్ని పురపాలక సంఘాలలో అమలయ్యాయి, ఒక్క గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో తప్ప. అప్పుడు కొందరు హైకోర్టుకు వెళ్లడం, అనేక వివాదాలలో చిక్కుకోవడం, హైకోర్టు ఉత్తర్వులు ఇస్తేదాని మీద ఎంసిహెచ్ వారు సుప్రీం కోర్టుకు వెళ్లడం, సుప్రీం కోర్టు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్ట్రక్‌డౌన్ చేయడం వంటి కార్యక్రమాలు ఇప్పటి వరకూ కొనసాగాయి. ఆ తరువాత హేతుబద్ధతతో కాని, లేకపోతే శాస్త్రీయ పద్ధతిలో కాని టాక్సులు వసూలు చేయాలనే విషయంలో ఎంసిహెచ్‌లో కూడా పెద్దగా ప్రయత్నం జరగలేదు.

అంటే రాష్ట్ర వ్యాప్తంగా ఇది అమలు జరిగినప్పటికీ ఒక్క ఎంసిహెచ్‌లో మాత్రమే అమలు జరగలేదు. 1999-2000 సంవత్సరంలో మాత్రమే ఎంసిహెచ్ వారు సెల్ఫ్ అసెస్‌మెంట్ అనే విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. వారి రెవిన్యూలు తగ్గడంతో ఒక కొత్త విధానాన్ని పెట్టుకుని, స్లమ్ ఏరియాలలో ఇంత ఎస్ఎఫ్‌టికి ఇంత, అదర్‌దాన్ స్లమ్ ఏరియాలలో ఎస్ఎఫ్‌టికి ఇంత అమౌంట్ అని, పోష్ ఏరియాలలో ఎస్ఎఫ్‌టికి ఇంత అమౌంట్ అని ఫిక్స్ చేసి పన్నులు వేయడం జరిగింది. ఈ విధంగా చేయడం కరెక్టు కాదు, రాష్ట్ర వ్యాప్తంగా ఏ పద్ధతి అయితే అమలులో వుందో ఆ పద్ధతినే అమలు చేయాలని గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను వారు ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది, అది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ప్రభుత్వం అధ్యయనం చేసిన తరువాత గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను ఏ పద్ధతిని అనుసరించాలి, ఏ విధంగా ఈ పన్నులు తీసుకోవాలనే దాని మీద ప్రయత్నాలు చేస్తాము.

డా. కె. నాగేశ్వర్ : మునిసిపాలిటీలకు వచ్చే స్టాట్యుటరీ షేర్ ఇచ్చారా లేదా అని అడిగాను. దానికి మంత్రి గారి నుంచి సమాధానం లేదు. మంత్రి గారు సమాధానంలో ఇంకా ఏమన్నారంటే, పన్నులు పెంచడం విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు, గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు ఒక ఎలక్టెడ్ బాడీ వుంది కాబట్టి వారే నిర్ణయించుకుంటారని అంటున్నారు. మరొకవైపున పన్నుల రేట్ల రేషనలైజేషన్ గురించి కమీషనర్ గారు ప్రభుత్వానికి వ్రాసారు, దానిని పరిశీలిస్తున్నామని అంటున్నారు. అప్పుడు మంత్రి గారు గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు ఎలక్టెడ్ బాడీ వుంది కాబట్టి నాకు వ్రాయకూడదని చెప్పి నిర్ణయాన్ని కార్పొరేషనుకే వదిలిపెట్టవచ్చు కదా. వారి లేఖను తిరిగి పంపించవచ్చును కదా.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సర్, పెద్దలు నాగేశ్వర్ గారికి తెలియని విషయం కాదు. ఆస్తి పన్నును పెంచే అధికారం కార్పొరేషనుకే వుంది కాని ప్రభుత్వానికి కాదు. అయితే గతంలో కోర్టు ఆదేశాల అంశం, ఇవన్నీ వచ్చినపుడు వీళ్లు శాస్త్రబద్ధంగా కాకుండా పన్నుల వసూలు ప్రక్రియను సెల్ఫ్ అసెస్‌మెంట్ సిస్టమ్‌లో పెట్టుకుని, డొమెస్టిక్‌కు ఇంత, కమర్షియల్‌కు ఇంత, నాన్ కమర్షియల్‌కు ఇంత అనే టాక్సు పద్ధతి పెట్టుకున్నారు. అప్పుడు ప్రభుత్వానికి నాన్ కమర్షియల్ అంటే గృహవాసాలకు వేసే పన్ను మీద చాలా అభ్యంతరాలు వచ్చాయి. ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చినపుడు, ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకుని కమర్షియల్ కాంప్లెక్సులకు మాత్రమే 50 శాతం క్యాప్ పెట్టుకుని టాక్సులు వేయండి, నాన్ కమర్షియల్‌కు, అంటే, డొమెస్టిక్ పద్ధతిలో వున్న వాటికి ఎటువంటి పన్నూ పెంచకూడదని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

ఆ ఆదేశాల అమలును ఆ రోజు ఆపుచేయమని ఇచ్చాము. ఈ రోజు దానిని తొలగించండి, రేషనలైజేషన్ చేయవలసిన అవసరం వుందని అంటే, నేను ఒక్క విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను అయిన తరువాత, పాత ఎంసిహెచ్‌లో ఒక పద్ధతి వుంది. అట్లాగే ఈ శాస్త్రీయ పద్ధతి, గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో కలిసిన 12 మునిసిపాలిటీలలో కూడా ఈ పద్ధతిని అమలు చేసారు. ఇప్పుడు ఈ 12 మునిసిపాలిటీలు గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో కలిసాయి. వారు శాస్త్రీయ పద్ధతిలో పన్నులు వసూలు చేస్తున్నారు. వీరు శాస్త్రీయ పద్ధతిలో కాకుండా, సెల్ఫ్ అసెస్‌మెంట్ పద్ధతిలో పన్నులు వసూలు చేస్తున్నారు. ఒక చోట ఒక పద్ధతి, ఇంకొక చోట ఇంకొక పద్ధతి వుంది కాబట్టి గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను మొత్తానికి ఒకే విధానం అమలులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మాకు ఆదేశాలను ఇవ్వండి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆ విషయం పరిశీలనలో వుంది. పరిశీలన పూర్తయ్యాక ఏ రకమైన ఆదేశాలు ఇవ్వాలో ఆ రకంగా వారికి ఆదేశాలను ఇవ్వడం జరుగుతుంది.

## <u>దళితులు, గిరిజనులకు సంబంధించిన నిధుల మళ్లింపు</u>

ప్రశ్న నెం. 115 (3848)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ), పోచిరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్), జల్లి విల్సన్ (అసెంబ్లీ).

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) దళితులు, గిరిజనుల కోసం బడ్జెటులో కేటాయించిన నిధులను ఇతర ప్రయోజనాలకు మళ్లిస్తున్నారన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) నిధుల మళ్లింపును నియంత్రించడానికి, నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం జిఓను జారీ చేయడమయిందన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి ?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్):

(అ) లేదండీ

(ఆ) లేదండీ. ఆయా ఎస్‌సిఎస్‌పి, టిఎస్‌పి సక్రమ అమలు కోసం, ముఖ్యంగా కేటాయింపు వ్యయాన్ని సమీక్షించి, పర్యవేక్షించడానికి ఎస్‌సిఎస్‌పి విషయంలో గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన, టిఎస్‌పి విషయంలో గౌరవ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన 5-11-2007 తేదీన సాంఘిక సంక్షేమ (ఎస్‌సిపి 1) శాఖ, ఎంఎస్ నెం .117 జిఒలో ఒక నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడమయింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, మేము ప్రశ్నలో నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం జిఒను జారీ చేసారా అని అడిగాము. కాని వారు ఇచ్చిన సమాధానంలో ' నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడమయింది. ' అని అన్నారు. మేము నోడల్ వ్యవస్థ అంటే వారు నోడల్ ఏజన్సీకి మాత్రమే జిఒ ఇచ్చామని పదాల వంక పెట్టి ఈ సమాధానం తప్పించుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నట్లుగా నాకు అనిపిస్తోంది. మొదటి ప్రశ్నలో గిరిజనులు, దళితులు కోసం బడ్జెటులో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తున్నారు, అవి సక్రమంగా వినియోగం జరగడం లేదనేది ఈనాడు వున్న ఆందోళన. కాని ఏ శాఖలో ఎంతెంత ఖర్చు పెట్టారు, జనాభా ప్రాతిపదికన ఖర్చు పెట్టారా లేదా అనేది నా మొదటి ప్రశ్నలోని సారాంశం .

జలయజ్ఞం, ఆర్ అండ్ బి, తదితర శాఖలకు మళ్లించినట్లుగా మాకు అర్థమవుతోంది. అట్లానే ఈ నిధుల వినియోగం కాని, వాటిని పర్యవేక్షించడానికి కాని రాష్ట్ర ప్రభుత్వం ఒక అపెక్స్ బాడీని ఏర్పాటు చేసింది. ఆ అపెక్స్ బాడీ పనిచేస్తున్నదా ? పని చేస్తే, దాని యొక్క సూచనలు, రికమండేషన్లతో ఏమైనా ఒక నివేదికను ప్రభుత్వం ముందు పెట్టిందా ? ఒక వేళ పెట్టినట్లయితే, వాటిని సభ ముందు వెంటనే పెట్టాలని కోరుతున్నాను. అట్లానే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులన్నీ సక్రమంగా ఖర్చు చేస్తున్నారా లేదా అనేది సభ ముందు వివరాలు వుంచాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : చైర్మన్ సర్, నోడల్ ఏజన్సీ ఫర్ ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది ఎస్‌సి, ఎస్‌టి ఫండ్స్. 2007వ సంవత్సరంలో డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎస్‌సి ఎస్‌టి నిధులు ప్రాపర్‌గా ఖర్చు కావడంలేదని, గత 10 సంవత్సరాలు, అంత కంటే ముందుగా అనేక ఫిర్యాదులు వచ్చిన మీదట, 2007లో ఒక నోడల్ ఏజన్సీ వచ్చిన తరువాత, ఆ ఎక్స్‌పిండిచర్‌లో కొంచం మెరుగైన ఫలితాలు వచ్చాయి.

ఉ. 10.40

నోడల్ ఏజెన్సీలు ఏర్పాటు చేయకముందు 2.71, 4.18, 3.45, 5.96 శాతాలు ఎక్స్‌పెండిచర్ వస్తోంది. ప్లానింగ్ కమీషన్ యొక్క ఆదేశాలకు, చేస్తున్న ఎక్స్‌పెండిచర్‌కూ ఏవిధమైన సంబంధం లేదు కాబట్టి దాన్ని మెరుగుపరచడానికి విస్తృతంగా నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేశాము. తరువాత 2006-07 లో 13.01 శాతం ఎక్స్‌పెండిచర్ వచ్చింది. 2007-08 లో 14.10 శాతం, 2008-09 లో 11.63శాతం వచ్చింది. అంటే గతంలో కంటే కొద్దిగా తగ్గింది. ఈ సంవత్సరం డిసెంబరు వరకూ 9.53 శాతం ఎక్స్‌పెండిచర్

వచ్చింది. ఈ నోడల్ ఏజెన్సీ ఇప్పటికే ఆరుసార్లు సమావేశం అయింది.గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన APEX కమిటీ కూడా 5 సార్లు సమావేశం జరిపి నోడల్ ఏజెన్సీలోని ఫండ్స్‌ను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించి, వాటిని సక్రమంగా వినియోగించడానికి ఎఫెక్టివ్ మెజర్స్‌ను తీసుకోమని అధికారులకు ముఖ్యమంత్రిగారు ఆదేశాలివ్వడం జరిగింది. తదనుగుణంగా దానిని టైం టు టైం పర్యవేక్షించడం జరుగుతోంది. అందుమూలంగానే గతంలో జరిగిన లాప్సెస్ పూర్తిగా తొలగి Special Component Plan (SCP) కు సంబంధించి ప్రస్తుతం 13, 14 శాతం ఎక్స్‌పెండిచర్ ఇన్‌కర్ అవుతోంది. గౌరవ సభ్యులు అడిగినట్లు ఏ శాఖ ఎంత ఎక్స్‌పెండిచర్ అనేటువంటి సమాచారం పంపుటకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. తప్పకుండా పంపిస్తాము. గతంలో కంటే ఇప్పుడు ఎంతో మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయి. ట్రైబల్స్ విషయంలో చూసుకుంటే 2002-03 లో 6.11 శాతం 2003-04 లో 6.55 శాతం 2004-05లో 7.48 శాతం 2005-06 లో 5.78 శాతం 2006-07 లో 7.89 శాతం 2007-08 లో 8.77 శాతం 2008-09 లో 6.60 శాతం, ఈ సంవత్సరం డిసెంబరు వరకూ 7.21 శాతం ఉన్నది. నోడల్ ఏజెన్సీలు పెట్టిన తరువాత మెరుగైన ఫలితాలు రావడం జరుగుతోంది. ఇప్పటికే నేను ఆరుసార్లు, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టరు గారు ఆరుసార్లు, APEX కమిటీ తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారు అయిదుసార్లు పర్యవేక్షించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం యొక్క రూల్సు ప్రకారం 16.2 శాతం నిధులు మన రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నాయి. ఈ వచ్చే నిధులను మనకున్న అన్ని శాఖలకు ఆయా పర్సంటేజీ ప్రకారం వెల్ఫేర్ మెజర్స్ తీసుకోవాలి. వీటికి ఈ నోడల్ ఏజెన్సీలనుండి నిధులను పూలప్ చేసి సోషల్ వెల్ఫేర్ మినిస్ట్రీ ద్వారా ఈ సొమ్మును ఖర్చుపెట్టి తద్వారా అభివద్ధి చేసే ఉద్దేశమేదైనా ఉన్నదా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) : అధ్యక్షా, 1999 నుండి 2009 వరకు దశాబ్దకాలాన్ని తీసుకొని, దానిని రెండుగా విడగొట్టి దళితుల, ఆదివాసీల సమగ్రాభివృద్ధి కోసం గానీ, విద్యావ్యాప్తి కోసం గానీ ఎంత ఖర్చుపెట్టారనే కంపారిటివ్ స్టేట్‌మెంట్ ఉన్నదా, ఉంటే దానిని సభకు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

డా. మసాల పద్మజ (అసెంబ్లీ) : నోడల్ ఏజెన్సీలు, అపెక్స్ కమిటీ ఇప్పటివరకు అయిదుసార్లు, ఆరుసార్లు మీటింగ్స్ పెట్టాయని అన్నారు, కానీ ఇప్పటివరకు 14 శాఖలకు సంబంధించి ఉప ప్రణాళికలకు కింద నిధులు జమ చేయలేదన్న విషయం వాస్తవమేనా? మొదటి ప్రశ్నకు సంబంధించి కూడా నిధులు దుర్వినియోగం అవుతున్న విషయ వాస్తవమేనా అని అడిగితే లేదన్నారు, అది సత్యదూరమైన విషయం. ఇవాళ పేపర్లో కూడా చూశాము, హుస్సేన్‌సాగర్ జలాల శుద్ధి కోసం, ఔటర్ రింగ్ రోడ్డు తదితర కార్యక్రమాల కోసం వందల కోట్ల రూ.లు నిధులను మళ్లించి నిధులను దుర్వినియోగం చేసిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఉప ప్రణాళికలోని నిధులను ఖర్చు చేయలేని ప్రభుత్వ శాఖలు మిగిలిన నిధులను నోడల్ ఏజెన్సీలకు అప్పగించాలి. దాని ద్వారా ఎస్సీలకు సంబంధించి మంచి పథకాలను రూపొందించి వాటిని అభివృద్ధి చేయాలి. ఇంతవరకూ అటువంటివి ఏమైనా చేశారా? అలాగే రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ నుండి ఎస్సీలకు స్వయం ఉపాధి పథకాన్ని మంజూరుచెయ్యడానికి కేంద్రం ప్రత్యేక సహాయం కిందం రూ.23కోట్లు

మంజూరుచేసిన విషయం వాస్తవమేనా? అయితే ఇప్పటివరకు ఎంతమందికి స్వయం సహాయక ఉపాధి అవకాశాలు చూపించారో తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : గౌరవ సభ్యుల దుర్గేష్ గారు అడిగినట్లు 1999 - 2000 నుండి 2003-04 వరకు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కి రూ. 3,051.80 కోట్లు కేటాయిస్తే 2004-05 నుండి 2009-10 వరకూ రూ.8,984.79కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. దాదాపు అయిదువేల కోట్ల రూ. లు పెరిగింది. దళితుల విద్యాభివృద్ధికి గానీ, ఇతర అవసరాలకు గానీ కేటాయించిన నిధులన్నింటి గురించి కంపారిటివ్ స్టేట్‌మెంట్ అడిగారు. కొంతవరకు నేను సంక్షిప్తంగా సభ దృష్టికి తీసుకువస్తాను. విద్యార్థులకు హాస్టళ్లు చాలా ప్రధానమైనవి. 2004 సంవత్సరానికి ముందు 2,312 హాస్టళ్లు ఉండేవి. తరువాత, డా. రాజశేఖరరెడ్డి గారు అధికారం చేపట్టిన వెంటనే 46 కొత్త హాస్టళ్లను మంజూరు చేశారు. ఇప్పుడు మొత్తం 2,358 ఉన్నాయి. అదే విధంగా గతంలో 78 కాలేజీ హాస్టళ్లు ఉండేవి. తరువాత 46 కొత్త కాలేజీ హాస్టళ్లను మంజూరు చెయ్యడం జరిగింది. గత సంవత్సరం ఎస్సీ బాలబాలికలకు 400 కాలేజీ హాస్టళ్లను మంజూరు చెయ్యడం జరిగింది.

(సభ్యుల హర్షధ్వానాలు )

మెస్ ఛార్జీలను చూసుకున్నట్లైతే గత 5 సంవత్సరాలలోనే 60 శాతానికి పైగా పెంచడం జరిగింది. హాస్టళ్ల రిపేర్ వరకు గతంలో సంవత్సరానికి ఒక కోటి రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ గత అయిదు సంవత్సరాలలో రూ.98.25 కోట్లు హాస్టళ్ల రిపేర్లకొరకు ఇవ్వడం జరిగింది. బట్టల విషయమై రెండు జతలనుండి నాలుగు జతలకు పెంచడం జరిగింది. గతంలో బెడ్‌షీట్స్ రెండు సంవత్సరాలకొకసారి ఇచ్చేవాళ్లు, ఇప్పుడు ప్రతి సంవత్సరం ఇస్తున్నాము.

డా. మసాల పద్మజ : (మైక్ లేదు) అడిగిన ప్రశ్నకు సమాధానమివ్వకుండా మిగిలిన విషయాలు చెబుతున్నారు మంత్రిగారు.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : గౌరవ సభ్యులు కంపారిటివ్ స్టేట్‌మెంట్ గురించి అడిగారు, చెబుతున్నాను మధ్యలో ఇలా అంటే ఎలా ? వినండి. విద్యా వాలంటీర్లను కూడా ఈ ప్రభుత్వం కొత్తగా కొన్ని వేలమందిని నియమించడం జరిగింది. హడ్కో నిధులనుండి, నాబార్డ్ నిధులనుండి 38 రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకోవడం జరిగింది. గతంలో ఎప్పుడూ ఇటువంటి ఆలోచన చెయ్యలేదు.

ఉ.10 .50

అధ్యక్షా, కార్పోరేట్ విద్యా సంస్థలలో 10 వతరగతి పాసైన విద్యార్థులను చేర్చడమనేది ఒక నూతన ప్రక్రియ. గత సంవత్సరం 8325 మందిని చేర్చడం జరిగింది.

( శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీమతి మసాల పద్మజ గార్ల నుండి అడిగన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా మిగతా విషయాలన్నింటిని చెబుతున్నారంటూ అంతరాయం)

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ఇవతల ప్రక్కన ఉన్న సభ్యులడిగిన దానికే సమాధానం చెబుతున్నాను. చెప్పింది వినే ఓపిక ప్రతిపక్ష సభ్యులకు లేకపోతే ఎలా? అభివృద్ధి చేసిన పనుల గురించి అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. దీనిలో తప్పు ఏముంది? కంపారిటివ్ స్టేట్‌మెంట్ దుర్గేష్ ప్రసాద్ గారు అడిగారు కాబట్టి వాస్తవాలను చెబుతున్నాను. సభ్యులు అలా బాధ పడితే ఎలా? వినడానికి ఇబ్బంది ఏమిటి?

శ్రీ దాడి వీరభద్రరావు : (మైక్ లేకుండా) అధ్యక్షా, మ్యాచ్ ఫిక్సింగ్‌లా ఉంది. మేము అడిగింది ఒక్కటైతే, మంత్రి గారి సమాధానం వేరే విధంగా ఉంది కాబట్టి ఖచ్చితంగా మ్యాచ్ ఫిక్సింగే.

(గౌరవ సభ్యులు శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ గారి నుండి మ్యాచ్ ఫిక్సింగ్ అంటారా అంటూ అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దుర్గేష్ ప్రసాద్ గారు దయచేసి కూర్చోండి.

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : (మైక్ లేకుండా) అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. అధ్యక్షా, అధికార పక్ష సభ్యులు మమ్మలను బెదిరిస్తారా? మీరు మాకు ప్రొటెక్షన్ ఇవ్వరా?

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు మాట్లాడతారు కాబట్టి దయచేసి కూర్చోండి.

(ప్రతి పక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి తాము అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని కోరడం జరిగింది.)

(శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య గారి నుండి మరల అంతరాయం)

(అనంతరం అధికార పక్ష సభ్యులు మమ్మలను బెదిరిస్తున్నారు. ప్రతి వాళ్ల మమ్మలను బెదిరించడమేనా.. మీరు మాకు రక్షణ కల్పించరా అంటూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వెళ్లారు. అధికార పక్ష సభ్యుల దౌర్జన్యం నశించాలంటూ నినాదాలు చేయసాగారు)

MR. CHAIRMAN: Now, the House is adjourned for 15 Minutes.

(Then the House adjourned at 10.54 a.m., for fifteen minutes break)

మ.1.10

**(THE HOUSE REASSEMBLED AT 1.16 P.M)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR.CHAIRMAN: Q. Nos. 3984 (114), 4028 (116 )and 4037 (117) are postponed at the request of the Members. Remaining Questions are deemed to have been answered.

## CORRUPTION IN STATE CO-OPERATIVE OIL SEEDS GROWERS FEDERATION

Q. No. 118 (3938)

SRI JUPUDI PRABHAKARA RAO

WILL THE MINISTER FOR AGRICULTURE BE PLEASED TO STATE:

a) Whether it has been brought to the notice that the officials in the Andhra Pradesh State cooperative Oil Seeds Growers Federation are resorting to corruption to the tune of crore of rupees;
b) If so, the action taken against them.
c) Whether it is a fact that the said officials are forcibly collecting crores of rupees duing the transactions such as supply of seeds and oil palm plants on subsidy purchase of oil packing material and stationery, printing works, advertisements, transport, construction of plants including transfers and appointments of employees etc; and
d) If so the action taken in the matter?

MINISTER FOR AGRICULTURE (SRI N.RAGHUVEERA REDDY) :

a) No Sir,
b) Does not arise
c) No Sir,
d) Does not arise.

## MINIMUM SUPPORT PRICE FOR PALM OIL

Q. No. 119 (3817)

SRI POTLA NAGESWAR RAO, SRI BALASANI LAXMINARAYANA (MAHABOOBNAGAR), SRI BODAKUNTI VENKATESWARLU (ASSEMBLY):

WILL THE MINISTER FOR AGRICULTURE, HORTICULTURE BE PLEASED TO STATE:

a) whether it is a fact that Oil Palm is being imported from Malayasia;
b) Whether it is also a fact that MSP (Minimum Support Price) fixed for Oil Palm is not under implementation in Andhra Pradesh; and
c) If so, the action taken to keep-up MSP ( Minimum Support Price) and to provide incentives for the same?

MINISTER FOR AGRICULTURE, HORTICULTURE (SRI N.RAGHUVEERA REDDY) :

a) Yes, Sir.
b) Government of India has no sanctioned Minimum Support Price for Oil Palm.
c) However, the Government is implementing Market Intervention Scheme (MIS) for Oil Palm.

## INSURANCE CARDS FOR BUILDING CONSTRUCTION WORKERS

Q. No. 120 (3644)

SRI KANDULA LAKSHMI DURGESH PRASAD;

WILL THE MINISTER FOR CO-OPERATION, LABOUR AND EMPLOYMENT, BE PLEASED TO STATE:

a) whether it is a fact that Insurance Identity cards are being issued for the Building Construction Works;
b) If so, District wise details of number of cards issued in the State so far;
c) whether it is also a fact that Insurance identity Cards have not been issued in East Godavari District even though thousands of workers have registered their names; and
d) If so, the action being taken in this regard?

MINISTER FOR CO-OPERATION, LABOUR AND EMPLOYMENT ( SRI R.VENKAT REDDY):

a) Yes Sir.
b) The District-wise Identity Cards issued are placed on the Table of the House
c) 5,000 Identity cards have been issued to workers in East Godavari District, out of 1,02,819 registered workers as beneficiaries under the Building & Other Construction Workers Act, 1996.

(ANNEXURE)

d) The Commissioner of Labour have been requested to expedite the process of issue of ID Cards to all workers in the District.

(టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభ్యులకు రక్షణ కల్పించాలి, వి వాంట్ ప్రొటెక్షన్ అని నినాదాలు చేశారు.)

MR.CHAIRMAN: Now, Special Mention by Mr. Dadi Veerabhadra Rao. He is not in the seat. Now, we will take up petitions.

అర్జీల సమర్పణ

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః రాష్ట్రంలో హెల్త్ అసిస్టెంట్సు, ఎ.ఎన్.ఎం . ఫార్మసిస్టులు ల్యాబ్‌టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు 7500 మందికి 8 సంవత్సరాల నుండి జీతాలు రావడం లేదు. వారందరికీ జీతభత్యాలు ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన పిటిషన్‌ను మీకు సమర్పిస్తున్నాను.

(పిటిషన్‌ను పంపారు. )

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లీ) ః అధ్యక్షా, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నాలుగు సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న 6000 మంది ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించవలసిందిగా కోరుతూ అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అసోసియేషన్ సికింద్రాబాదు వారు ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను పంపారు. )

(తీవ్ర అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః ప్రకాశం జిల్లాలో రెగ్యులర్ సెకండరీ గ్రేడ్ పోస్టులలో నియమించబడిన ముగ్గురు టీచర్లకు నెలకు రు.398ల వేతనంపై పనిచేస్తున్నారు. వారిని స్పెషల్ టీచర్స్‌గా భర్తీ చేయడం జరిగింది. కాని అలా కాకుండా తమను రెగ్యులర్ సెకండరీ గ్రేడ్ టీచర్లుగా గుర్తించి, వారికిస్తున్న విధంగానే తమకు వేతనాలు చెల్లించబడేలాగ ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతూ పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను పంపారు. )

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములుః సర్ హౌస్ ఆర్డర్‌లో లేదు. ఎలా మాట్లాడాలి సర్.

అధ్యక్షా, గుంటూరు జిల్లా వేమూరు నియోజక వర్గంలో అనేక గ్రామాలలో సుమారు 5వేల ఎకరాల మెట్ట భూములకు సాగునీటి పథకానికి నిధులు మంజూరు చేయమని మరియు గత సంవత్సరం అక్టోబర్‌లో సంభవించిన వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను పంపారు. )

(టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభ్యులకు రక్షణ కల్పించాలి, వి వాంట్ ప్రొటెక్షన్ అని నినాదాలు చేశారు.)

<u>సభా సమక్షంలో పెట్టిన పత్రం</u>

MR. CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

1) A copy of the 88th Annual Report and Accounts of the Singareni Collieries company Limited for the year 2008-2009, as required under Section 619-A of the Companies Act, 1956.

<u>సభా కార్యక్రమం</u>

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, హౌస్ జరగడానికి అవకాశం కల్పించమని కోరుతున్నాను. ఇది పద్ధతి కాదు. అందరి సభ్యుల హక్కులను హరించేదిగా ఉంది.

మ. 1.20

అందరి సభ్యుల యొక్క హక్కులను హరించే కార్యక్రమం జరుగుతున్నది. 90 మంది సభ్యుల హక్కులను హరించే విధంగా ప్రవర్తిస్తున్నారు.

(సభ్యులకు రక్షణ కల్పించాలి, ప్రతిపక్ష సభ్యుల హక్కులను కాపాడాలి, వుయ్ వాంట్ ప్రొటెక్షన్ అని టిడిపి సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

MR. CHAIRMAN: Reply by the Hon'ble Chief Minister on General Discussion on Budget for 2010-2011 will be taken up at 6.00 P.M. today.

Now, the House is adjourned to meet again in the evening at 6.00 p.m.

(Then the House adjourned at 1:21 p.m., to meet again in the evening at 6.00 p.m i.e. on 5th March, 2010)

సా. 6.00

(THE HOUSE RE-ASSEMBLED AT 6.00 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now reply by the Chief Minister on budget

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, జనరల్ సబ్మిషన్. ఇక్కడ కొన్ని సంఘటనలు ఉదయం జరిగాయి. దానిని రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది. సభ నిర్వహణలో కొన్ని ఇంబ్బందులు ఎదురవుతున్న విషయం చెప్పడం జరిగింది. మాకు సరైన రక్షణ కావాలని కోరడం జరిగింది. నేను వివరాలకు పోను. ఏది ఏమయినప్పటికీ ముఖ్యమంత్రిగారు వచ్చారు. వారితో సంప్రదించాలని అనుకొన్నాము. వారితో ఈ విషయాలు చెబితే తగిన న్యాయం దొరుకుతుందని అనుకుంటున్నాము. వారి ఉపన్యాసాన్ని అడ్డుకోవాలని కాదు. వారి ఛాంబర్స్‌లో, ఉదయం జరిగిన సంఘటన గురించి సభ అయిన తరువాత వివరిస్తాము.

MR. CHAIRMAN: Right, now reply by the Chief Minister on budget

**2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం**

డా. కె. రోశయ్య: అధ్యక్షా, కౌన్సిల్‌లో పెద్దలందరూ మాట్లాడేటప్పుడు ఇక్కడ ఉండి వినాలని ఆతృత పడ్డాను. రెండు సభల్లో చర్చలు జరగడం, అక్కడ రిప్లై ఇవ్వాలనే భావనతో సమయాన్ని సర్దుబాటు చేసుకోలేకపోయాను. అయినప్పటికి ఈ సభలో 26 మంది గౌరవసభ్యులు మాట్లాడినట్లుగా సమాచారం తెలిసింది. చాలా సంతోషపడ్డాను. సరిగ్గా దీనిలో సగం మంది అక్కడ మాట్లాడారు. కంపారిజన్ కోసం కాదు. అసలు అక్కడ కూడా మాట్లాడాలని వారికి ఉంది. లేదని చెప్పను. సమయాభావం వల్ల, ఒక్కొక్కరూ వాద ప్రతివాదనలు, ఇతరత్రా విషయాల వల్ల ఎక్కువ సమయం వెచ్చించడంతో మాట్లాడవలసిన వారు మాట్లాడలేకపోయారు. ఈ సభలో 26 మంది బడ్జెట్ మీద మట్లాడారంటే ఇక్కడ సభ్యులందరికి మాడ్లాడిన, మాట్లాడనివారందరికి ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు చెబుతున్నాను.

ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు, ప్రజల నుండి రియాక్షన్స్ తెలుసుకోవాలనుకున్నాము. ప్రజల నుండి నేరుగా రియాక్షన్స్ తెలుసుకోవడం కష్టం. శాసనసభ, శాసన మండలి ప్రతినిధుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలనుకున్నాము. ముఖ్యంగా ప్రభుత్వ పనితీరు ఎలా ఉందనేది గ్రామాలలో, జిల్లాల్లో విస్తృతంగా ప్రజా ప్రతినిధులు పర్యటిస్తారు కాబట్టి వీరరదరికి తెలుసు. తిరిగి నాలాంటివారు వింటే ఎక్కడయినా సరిదిద్దుకోవలసిన అవసరం ఉంటే భేషజాలకు పోకుండా మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లని అనకుండా సరిదిద్దికోవడానికి నాకు అభ్యంతరం లేదు. నిర్మాణాత్మకంగా పెద్దలందరూ సూచన చేస్తే వాటిని తగు రీతిలో పరిశీలన చేసి కార్యక్రమాలను నడుపుకందాము. రాష్ట్రాన్ని సౌభాగ్యవంతంగా తీర్చిదిద్దుకుందాము. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఇందుకుగాను సహకరిస్తారని ప్రార్థిస్తున్నాను. ఇక్కడ రూలింగ్ పార్టీ ప్రవేశ పెట్టినా, ప్రధాన ప్రతిపక్షమనీ, ఇంకో ప్రతిపక్షమనీ, కొద్ది మంది పెద్దలు నాగేశ్వరరావుగారులాంటి వారు ఎవరు అనేది నాకు లేదు. అందరూ కూడా గౌరవ సభ్యులే. అందరి సలహాలు విలువైనవే. వాటిని ఆలోచన చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నాకు ఈ బాధ్యత ఉందన్న మాట వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. జనరల్‌గా బడ్జెట్‌ని ప్రవేశపెట్టేటప్పుడు మనం కొన్ని ఫ్యాక్టర్స్‌ని దృష్టిలో పెట్టుకోవాలి.

ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన ఆర్థిక ఒడిదుడుకులు కారణం కాదు. మన దేశం కూడా ఆటుపోట్లకు గురి కావడం తప్పు లేదు. మన దేశంలో భాగమయిన మన రాష్ట్రం ఆటుపోట్లకు గురికావడం నాకు సంబంధం లే దు, మేము పర్‌ఫెక్ట్‌గా ఉన్నామని చెప్పడానికి ఆస్కారం లేదు. అందరూ చూసిందే. అందరికి తెలిసినదే. ఒక సంతోషకరమైన మాట ఏమిటంటే మన పరిస్థితులు కొంచెం మెరుగు కావడం ప్రారంభించాయి. ఈ

డిప్రెషన్ అనేది ఒక స్థాయికి వచ్చి ఆగిన తరువాత మళ్లీ ఇంప్రూవ్ చేయడానికి ఈ సంవత్సరం అంటే 2009-10వ సంవత్సరంలో 7.5 శాతానికి వృద్ధి రేటు సాధిస్తామని అంచనా వేసుకొన్నాము. కానీ వచ్చే సంవత్సరం 9 నుండి 10 శాతం వరకూ అభివృద్ధి రేటు ఉంటుందని మనకు స్థిరమైన అంచనాలు తెలుస్తున్నాయి. మొదటి మూడు నెలల్లో మన ఉత్పత్తి రంగం వృద్ధి సాధిస్తుందని భావించాము. అక్టోబర్ నుండి నవంబర్ 2009 వరకూ పూర్తిగా కోలుకొని 14.3 శాతం వృద్ధి రేటు సాధించాము. డిసెంబర్ నెలలో ఈ వృద్ధి రేటు 18.5 శాతానికి నమోదు అయింది. ఇది కొంచెం డిప్రెషన్‌లో ఉన్న మనకు ఊరట కలిగించే విషయం. ఉత్పత్తి రంగాలలో కూడా మనం డబుల్ డిజిట్‌లోకి చేరుకొన్నాము. ప్రయత్నం చేస్తున్నాము. అది ఫలిస్తోందని చెప్పడానికి సంతోషిస్తున్నాము.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం., రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, ఏఐబిపి, మొదలగు వాటికి నిధులను 2009-10కి సవరించిన అంచనాలకన్నా కొంచెం ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో కేంద్ర ప్రభుత్వంలో ఔదార్యంగా ఈ రాష్ట్రంలో ఉన్న సమస్యల పట్ల అవగాహన కలిగిన మన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన పరిషత్ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు వారికి తగిన సందర్భాల్లో సూచనలు చేస్తూ, తమ వంతు కృషి చేశారు. ప్రభుత్వం కూడా రిపీటెడ్‌గా ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులతో సమస్యలను తీసుకువెళ్లడం జరిగింది. మంత్రులు కూడా ఎన్నోసార్లు వారిని కలుసుకొని చెప్పడం జరిగింది. అందుకుగాను మనం అంచనా వేసుకొన్న దానికన్నా ఎక్కువగా కేటాయించారు. 2008-09వ సంవత్సరంలో రాష్ట్ర స్థూల వార్షికోత్పత్తి వేగం తగ్గింది. అంతకుముందు 5.5 శాతానికి వచ్చింది. దానికన్నా ముందు 10.75 శాతం ఉంది. అంటే దాదాపు సగానికి వచ్చింది. గత నాలుగు సంవత్సరాల కాలంలో సగటున జిఎస్‌డిపి, వృద్ధి రేటు 10.07 శాతం అయింది. 2004-08 మధ్య కాలంలో మన రాష్ట్రం సాధించిన సగటు జిఎస్‌డిపి వృద్ధి రేటు 10.07 శాతం. ఇదే కాలానికి రాష్ట్ర స్థాయి వృద్ధి రేటు 8.93 శాతంకన్నా చాలా ఎక్కువ. మన రాష్ట్రంలో ఇంతకుముందున్న చరిత్ర చూస్తే, రాష్ట్ర సగటు వృద్ధి రేటుకన్నా మనం వెనుకబడి ఉండేవారము.

సా. 6.10

2004-08 సంవత్సరాలలో యాక్చ్యువల్ ఫిగర్స్ లెక్క వేసుకుంటే, మనము జాతీయ స్థాయి కంటే కొంచెం మెరుగయ్యాము. సంతృప్తినిచ్చే మార్గమేమిటంటే, మనము జాతీయ స్థాయికంటే తక్కువగా ఉండేటటువంటి అభివృద్ధి రేటును అందుకోవడమే కాకుండా, కొంచెం ముందుకు వెళ్ళగలిగామనే విషయాన్ని సభ్యులందరికీ తెలియపరచడానికి సంతోషిస్తున్నాను. బడ్జెట్ ప్రిపేర్ చేసేటప్పుడు ముఖ్యంగా 7 పారా మీటర్లు మా మనసులో ఉన్నాయి. సామాన్యంగా ప్రతి ఒక్కరు ఇల్లు మానేజ్ చేసుకునే సందర్భంలో ఇంటి ఆదాయం ఎంత, ఖర్చు ఎంత, దేనికెంత ఖర్చు పెట్టాలి, పిల్లల చదువులకు ఎంత ఖర్చు పెట్టాలి, కుటుంబ పోషణకు, పౌష్టికాహారం మొదలైన వాటికి ఎంతెంత ఖర్చు పెట్టాలని ఆలోచిస్తారో, అలాగే స్టేట్ బడ్జెట్ ప్రిపరేషన్‌లో కూడా ఇటువంటి ఎక్సర్‌సైజ్ చేయడం పరిపాటి. సభ్యులు వీరభద్రరావుగారు కూడా ఈ విషయంలో అనుభవం కలిగిన వారే. అలాగే మిగిలిన సభ్యులందరూ అనుభవం ఉన్నటువంటి వారే. ఈ ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు జిఎస్‌డిపిలో స్థిరంగా 9 శాతం వృద్ధి రేటు సాధించడమనేది ఒక ప్రధాన లక్ష్యం. అంటే 9 శాతానికి తగ్గకుండా వృద్ధి రేటుని సాధించాలి. రెండవది నాణ్యమైన విద్యా, వైద్య సౌకర్యాలు ప్రజలందరికీ అందుబాటులో అమర్చడం. మూడవది వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలలో లాభసాటి అవకాశాలను సృష్టించడంతోపాటు, పెట్టుబడులను ప్రోత్సహించడం. ప్రతి కుటుంబంలో ఒకరికి కనీసం సముచిత వేతనంతో ప్రతి సంవత్సరం కూడా నూరు రోజుల వరకు ఉపాధి సౌకర్యం కల్పించడమనేది మన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు. ఎన్‌ఆర్‌ఇజి

ప్రోగ్రాం దేశ వ్యాప్తంగా అమలవుతున్నప్పటికీ మన రాష్ట్రంలోనే కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో ఎక్కువగా మనకు కావలసిన ప్రజా సౌకర్యాలను ఒనగూర్చుకోగలుగుతున్నామని మీ అందరికీ తెలుసు. ఇందులో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. అలాగే 2010-11కి కూడా మన రాష్ట్రానికి రూ.10 వేల కోట్లు ఇస్తామనుకోవడం సాధ్యం కాదు కానీ, ఆంధ్రప్రదేశ్ పట్ల మాకున్నటువంటి అభిప్రాయంతో రూ.5 వేల కోట్లు ఇస్తాము. కాబట్టి ఈ సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్సు ఏవైతే ఉన్నాయో, వాటి క్రింద స్కీమ్స్ తయారు చెయ్యండి, నెక్స్ట్ టైం మాగ్జిమమ్ సపోర్టు చేస్తామని ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారే స్వయంగా చెప్పారు. అన్ని డిపార్టుమెంటులకు చెపుతామని కూడా ఆయనే స్వయంగా అన్నారు. ఈ కార్యక్రమాలను మీరు ప్రెజెంట్ చేసే ముందు ఒక ఫార్మేట్ క్రిందకు తీసుకురండి, తప్పకుండా సహాయం చేస్తామని ఆయన అన్నారు. వీటన్నింటి దృష్ట్యా మనం ఇవన్నీ ఉపయోగించుకోగలిగాము. అలాగే వ్యవసాయం, ఉత్పాదన రంగాల పైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతోంది. వ్యవసాయానికి ఇప్పుడు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత కంటే, రాబోయే కాలంలో మరింత అధికంగా ఇవ్వాలనేది మా ఆలోచన. ఇప్పుడు మనకున్న పరిస్థితులను మరచిపోకుండా, యదార్థమైన దృష్టితో ఇంకా అభివృద్ధి చెయ్యడం ఎలాగో ఆలోచించాలి. అలాగే రిసోర్సెస్ మొబలైజేషన్‌ని కూడా జాగ్రత్తగా చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రావాలి. అంటే, ప్రభుత్వ ఖజానాకి రావలసిన ఆదాయం ప్రక్కదారి పట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. అలాగే ఫైనాన్షియల్ డిసిప్లెన్ చాలా అవసరం. ఆ డిసిప్లెన్‌ని కూడా మనము సాధించాలి. ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని రెంటిని కూడా రెండు కళ్లుగా పెట్టుకుని చూస్తామని మేము పలు పర్యాయాలు శాసన సభలోనూ, శాసన మండలిలోనూ, బయట కూడా మనవి చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి రెండు కళ్లు ఉంటాయి. ఈ ప్రభుత్వానికి ఒక కన్ను దీర్ఘకాలికమైన అభివృద్ధిని సాధించడం, మరొకటి ప్రజా సంక్షేమం. దీర్ఘకాలికమైన అభివృద్ధిని సాధించే ప్రయత్నంలో అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందుతుందని అనుకోవడానికి వీలు లేదు. అణగారిన బడుగు, బలహీన వర్గాల వారికి దీర్ఘకాలిక ప్రయోజనాల వల్ల చేకూరే లబ్ధికంటే కూడా వాళ్ల నిత్య జీవితంలో బ్రతుకుతెరువు తెల్లవార్చుకోవడంలో వారికి చేయూతనివ్వవలసినవసరం ఉంది. ఈ రెంటికి కూడా సమానమైన ప్రాతిపదికన, ప్రాధాన్యత గల కార్యక్రమాలుగా ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తుంది. గతంలో కానీ, ఇవాళ కానీ, ఎప్పుడైనా, ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా, అభివృద్ధి చెందే రాష్ట్రాలు, మనకున్నటువంటి ఆదాయంతోనే చాలు, మనము ఎక్కడా అప్పు తీసుకురాకూడదు అని అనుకోకూడదు. ప్రాపర్‌గా ఆలోచిస్తే, మనము వేగవంతంగా అభివృద్ధి చెందడానికి మన దగ్గర ఉన్న శక్తిని వినియోగించడమే కాకుండా, బయట నుంచి కూడా తోడ్పాటు తీసుకుని, దానిని మనము క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద కన్వర్ట్ చేసుకుని, అభివృద్ధిని సాధించడం ద్వారా మనకు అది భారం కాదు. అలా కాకుండా, మనము సేకరించే నిధులు పన్నుల రూపంలో కానీ, రుణం రూపంలో గానీ, మరే రకంగానైనా తెచ్చినా, దానిని ప్రాపర్‌గా యుటిలైజ్ చేయకుండా, unproductive expenditure, Non – plan expenditure, Revenue Expenditure మొదలైన వాటి కోసం ఖర్చు పెట్టుకుంటే, ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందదు. ఇది మొట్టమొదటి నుంచీ కూడా మాకు ఉన్న మూల సిద్ధాంతం. ఈ రాష్ట్రంలో చాలావరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా ఉంది. ప్రతిపక్షంగా ఉన్న రోజున కూడా మేము ఇదే మాట చెప్పాము. ఏ ప్రభుత్వం అయినా అప్పు తీసుకు రాకుండా ప్రభుత్వాన్ని నడపాలనే వాదనను ఎప్పుడూ అంగీకరించేవాడిని కాదు. ఈ విషయాన్ని చాలా స్పష్టంగా చెపుతూ ఉండేవాడిని. అప్పులు తేవచ్చు. తెచ్చిన అప్పుని దేనికోసం ఖర్చు పెడుతున్నాము? అయితే, అక్కడ కొంచెం అభిప్రాయ భేదం ఉండేది. ఆనాడు పరిపాలన చేస్తున్న పెద్దలు కూడా అభివృద్ధి కోసం డబ్బు తేవడం, అప్పు చెయ్యడం వరకు సబబే కానీ, తెచ్చిన అప్పుని మనము రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కోసం ఖర్చు పెట్టడంలోనే ఎక్కువ అభ్యంతరం చెప్పేవాడిని. వాటివలన మనకున్న రిసోర్సెస్, స్ట్రెంగ్త్ చూసి, కొన్ని మేజర్ ప్రాజెక్టులను International Monetary Fund

నుంచి కూడా, అప్పు తెచ్చుకుంటున్నాము. ఏ.పి. రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్సు గురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఈ విషయమై శాసన సభలోనూ, శాసన మండలిలోనూ అనేక సార్లు చెప్పాను. రోడ్లన్నీ మరీ అధ్వాన్నమైపోతున్నాయి. ఇటీవల వర్షాలు పడ్డాయి. ప్రయాణానికి యోగ్యంగా లేనటువంటి రోడ్లు ఉన్నాయి. మా రోడ్లన్నీ నడిచి వెళ్ళడానికి కూడా పనికి రాకుండా దుర్భరంగా వున్నాయని ఒక మిత్రులు చెప్పారు. వీటికి ఏదన్నా సహాయం చెయ్యడం అవసరం. అందువలనే గవర్నమెంట్ దగ్గర ఉన్న రిసోర్సెస్ చాలదని, రూ.3,165 కోట్లు వ్యయం అయ్యేటటువంటి Andhra Pradesh Road Sector Projectను మనము ప్రెజెంట్ చేసి, వారి దగ్గర నుంచి మాట తీసుకోవడం జరిగింది.

సుమారు రూ.864 కోట్ల వ్యయంతో Andhra Pradesh Rural Water Supply and Sanitation Project ప్రారంభించాము. అధ్యక్షా, త్రాగునీటికి సంబంధించి పరిశుభ్రమైన నీరు అందించాలని పెద్దలందరికీ తెలుసు. కలుషితమైన నీరు త్రాగడం వలన రోగగ్రస్థులమవుతాము. చాలా రోగాలు నీటి ద్వారా వ్యాపిస్తాయనే మాట అందరికీ తెలుసు. అందువలన దీని నిమిత్తం కొంత ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నం చాలక, ఇంకా కొంత ఇతోధికమైన పట్టు చూపించవలసినవసరం ఉన్నది. సుమారు రూ.1670 కోట్ల వ్యయంతో, మున్సిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్సును చేపట్టడం జరిగింది. పురపాలక సంఘాల పరిస్థితి కూడా అందరికీ తెలుసు. సభలో చాలామంది పురపాలక సంఘాల పాలకులుగా, అక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో భాగం పంచుకుంటున్నారు. ఇది మీ అందరికీ ఉన్న అనుభవమే. మన రాష్ట్రానికి వచ్చే ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంటు కానీ, ఫైనాన్స్ డిపార్టుమెంట్ ద్వారా వచ్చే నిధులు కానీ, మనకున్న రిక్వైర్‌మెంట్‌కి సరిపోవడం లేదు. అందువల్లకొన్ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఋణాలను తెచ్చుకోవాలి. అలాగే రూ.1670 కోట్లతో ఈ ప్రాజెక్టుని కూడా చేపట్టడం జరిగింది. సాధారణంగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పుని ఏం చేస్తున్నారో తెలియడం లేదు, అప్పులు కూడా పెరిగిపోతున్నాయని, ఒక గమ్యం లేకుండా చేస్తున్నారనే మాట అక్కడక్కడ వస్తోంది. నేను చెప్పేవన్నీ కూడా గవర్నమెంట్ డాక్యుమెంట్స్‌లో ఉన్న వివరాలే గానీ, నా స్వంత కవిత్వం కానీ, రచన కానీ ఏమీ లేదు. అధ్యక్షా, బి.సి. వెల్ఫేర్‌కి 2000-01 సంవత్సరం నుంచీ 2003-04 వరకు, అంటే ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రూ.988 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2004-05, 2005-06, 2006-07, 2007-08 సంవత్సరాల కాలంలో రూ.496 కోట్లతో అంటే, ఫైనల్ ఇయర్‌లో రూ.1475 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2008-09 ఇంకా ఆ అకౌంట్లు వీటిల్లోకి రాలేదు. బి.సి. వెల్ఫేర్‌కి సంబంధించి రూ.1,087 కోట్లు ఒక దానిలోనే పెట్టాము.

సా. 6 .20

2009 -10 రివైజ్డు ఎస్టిమేట్ రూ.1656 కోట్లు పెట్టాము . 2010-11 కు రూ.1720 కోట్లు పెట్టాము . పోయిన నాలుగు సంవత్సరాలలో రూ. 1475 మాత్రమే కేటాయిస్తే, ఇపుడు ఈ మూడు సంవత్సరాల కాలం కలిపి రూ. 5938 పెట్టాము . కొంతమంది ఆనాడు వున్న ధరవరలు వేరు, రూపాయి విలువ వేరు అని చెబుతున్నదానిని దృష్టిలో పెట్టుకుని ఈ మోతాదు పెరిగింది తప్ప తరగలేదని స్పష్టీకరించడానికి ప్రయత్నం చేస్తున్నాను .

సోషల్ వెల్ఫేర్ కు రూ. 2446 కోట్లు గత నాలుగు సంవత్సరాలలో పెరిగింది . ప్రజల ఆమోదంతో అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 3819 కోట్లు ఈ 2008-09 నుండి ఈ ఆర్థిక సంవత్సరం 2010-2011 కలుపుకుని రూ. 8696 కోట్లు ఇచ్చాము. ఇవన్నీ పెరుగుతుందని

చూపించడానికే చెబుతున్నాను. ట్రైబల్ వెల్ఫేర్ కు రూ. 1267 కోట్లు , రూ. 2035, ఈ మూడు సంవత్సరాలది కూడా కలిపితే రూ. 4396 కోట్లు గత రెండు సంవత్సరాలకు కలిపి ఇచ్చాము . మైనారిటీ వెల్ఫేర్ విషయానికి వస్తే మొదటిగా 2000- 01 లో ఆనాటి ప్రభుత్వం కేవలం రూ. 18 కోట్లు మాత్రమే కేటాయించింది. 2001-02 లో 35 కోట్లు, 2002-03 లో 36 కోట్లు, 2003-04 లో రూ. 62 కోట్లు మొత్తం రూ. 151 కోట్లు కేటాయించడం జరిగింది . ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత 2004-05 లో రూ. 38 కోట్లు, 2005-06 లో రూ. 48 కోట్లు, 2006-07 లో రూ. 68 కోట్లు, 2007-08 లో రూ. 122 కోట్లు, మొత్తం నాలుగు సంవత్సరాలది కలిపితే 276 కోట్లు, అంతేకాకుండా 2008-09 యాక్చుయల్ ఎకౌంట్‌లో ఖర్చుపెట్టింది రూ. 194 కోట్లు, 2009-10 రివైజ్డ్ ఎస్టిమేట్‌లో ప్రపోజ్ చేసింది, ఇంకా ఎకౌంట్స్ పూర్తి కానిది రూ. 221 కోట్లు . 2010-11 కు రూ. 231 కోట్లు అంటే ఏ వర్గాన్ని విస్మరించకుండా, తగు ప్రాధాన్యత ఇస్తూ, బడ్జెటు రూపకల్పన చేశామని చెప్పేదానికి ప్రయత్నం చేస్తున్నాను . చివరకు వుమెన్ డెవలప్‌మెంట్ కు లాంగ్‌రేంజ్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ చూస్తే, ఇరిగేషన్ ప్లాన్ వర్క్స్ క్రింద 2000-01 నుండి 2002, 2003, 2004 నాలుగు సంవత్సరాలలో రూ. 5984 కోట్లు 2004-05 నుండి 2007-08 వరకు రూ. 31562 కోట్లు , ఈ మూడు సంవత్సరాలలో 2008-09 లో రూ. 9020 కోట్లు, 2009-10 లో రూ. 15482, 2010-11 లో రూ. 15011 కోట్లు కలిపి రూ. 71075 కోట్లయింది. అలాగే హౌసింగ్ ఆ నాలుగేండ్ల పీరియడ్‌కు రూ. 843 కోట్లు, మా నాలుగు సంవత్సరాల పీరియడ్‌లో రూ. 4289 కోట్లు , ఈ మూడు సంవత్సరాలది కలిపితే రూ. 11971 కోట్లుగా కలిపి చెబుతున్నాను. గవర్నమెంట్ ఇచ్చిన డాటాలో ఇవి ఎవైలబుల్‌గా ఉంటాయి . కాకపోతే కంపైల్ చేసి చెబుతున్నాను. మీరు కావాలంటే మీ దగ్గర ఉన్న రికార్డుల ప్రకారం చూచి, ఏ ప్రభుత్వం పనితీరు ఏవిధంగా ఉంది ? ఆదాయవ్యయాలు ఎట్లా ఖర్చుచేస్తున్నారు అని చూడడానికి ఆస్కారం కలుగుతుందని మనవిచేస్తున్నాను .

అప్పుచేయడం అసలు పనికిరాదనే వాదన వేరు. తెచ్చిన అప్పును నిర్మాణాత్మకంగా ఖర్చుపెట్టడం వేరు. జిఎస్‌డిపికి సంబంధించి ఎలా ఖర్చుపెట్టామనేది, 1994-95 లో జిఎస్‌డిపిలో 18.46 శాతం ఉన్న అప్పును కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2003-04 సంవత్సరానికి అది 30 . 93 శాతానికి జిఎస్‌డిపి పెరిగింది . దానిని మేము తగ్గించే ప్రయత్నం చేశాము . తగ్గించే ప్రయత్నం పెరుగుదల వేగంగా పెరిగింది . తగ్గింగడం స్లోగా జరుగుతుంది 2008-09 లెక్కలు చూచినపుడు , 30 . 93 శాతం నుండి నుండి 25 . 20 శాతానికి తగ్గించగలిగాము . డెట్‌కు సంబంధించి చాలామంది ఏమంటున్నారంటే అబ్బో, ఇది రూ. 1,13,000 వేల కోట్ల బడ్జెటు అంటున్నారు. అప్పు కూడా అంతకంటే తక్కువేమీ లేదని అన్నారు. ఎప్పుడూ కూడా డెట్ జిఎస్‌డిపితో లింక్ చేసి చూస్తారు. దాడి వీరభద్ర రావుగారికి, సీతారాములు గారికి తెలుసు . అధ్యాపక ప్రతినిధులైన వారికి ఎవరూ చెప్పనవసరం లేదు. వాళ్లు చెప్పిన చదువే మేము చెబుతున్నాము కాబట్టి అందరికీ తెలిసిన లెక్కే. 2004-05 వరకు మీ కన్జమ్షన్ కోసం వివరాలు చెబుతాను. డెట్ రూ. 12,721 కోట్లు, ఆనాడు జిఎస్‌డిపి రూ. 68,923 కోట్లు, ఇది 18.46 శాతంగా ఉంది. 1995-96 లో డెట్ రూ. 14,791 కోట్లు కాగా జిఎస్‌డిపి రూ. 79,854 కోట్లు కాగా డెట్ పర్సంటేజ్ 18.52 శాతంగా ఉంది. 1996-97 లో రూ. 16, 371 కోట్లు, జిఎస్‌డిపి రూ. 90,147, ఇది 18.16 శాతంగా ఉంది. 1997-98 లో రూ. 18,936 కోట్లు డెట్ కాగా, జిఎస్‌డిపి రూ. 95,852 కోట్లు, ఇది 19.77 శాతంగా వస్తుంది. 1998-99 లో రూ. 22,492 కోట్లు డెట్ ఉంటే, జిఎస్‌డిపి రూ. 1,14,931 కోట్లు, ఇది 19.57 శాతం. 1999-2000 లో డెట్ రూ. 27,360 కోట్లు

అయితే జిఎస్‌డిపి రూ. 1,26,236 కోట్లయితే 21.80 శాతానికి వచ్చింది. 2000-2001 లో రూ. 35,651 కోట్లు డెట్, జిఎస్‌డిపి రూ. 1,44,723 కోట్లు, పర్సంటేజ్ పైజుగా 24.63 రావడం జరిగింది. 2001-2002 లో డెట్ రూ. 42,492 కోట్లు, జిఎస్‌డిపి రూ. 1,56,711 కోట్లు, ఇది 27.11 శాతంగా ఉంది. 2002-03 లో డెట్ రూ. 50,053 కోట్లకు పెరిగింది. జిఎస్‌డిపి రూ. 1,67,096 కోట్లుకాగా ఇది 29.97 శాతంగా ఉంది. 2003-04 లో డెట్ రూ. 58,770 కోట్లకు చేరింది. దీనికి జిస్‌డిపి రూ. 1,90,017 కోట్లు, ఇది 30.93 శాతంగా ఉంది .

ఈవిధంగా ఎందుకు చెబుతున్నానంటే డెట్ ఈ విధంగా పెరుగుతూ ఉందని దయచేసి అర్థం చేసుకోవాలి. ఆ డెట్ పెరుగుతున్న క్రమం ఏ విధంగా ఉంది? మేము వచ్చిన తరువాత క్రమక్రమంగా తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామనేది మీకు వివరించడానికి ప్రయత్నం చేస్తున్నాను. 2004-05 లో డెట్ రూ. 66,393 కోట్లు, జిఎస్‌డిపి రూ. 2,11,802 కోట్లు ఇది 31.35 శాతంగా నమోదయింది. 2005-06 లో అంటే మేము బాధ్యతలు స్వీకరించిన మొదటి సంవత్సరం డెట్ రూ. 70,407 అయితే, జిఎస్‌డిపి రూ. 2,39,673 గా ఉంది ఇది కొంచెం తగ్గుముఖం పట్టి 29.38 శాతానికి వచ్చింది. 2006-07 లో డెట్ వచ్చి రూ. 75,421 కోట్లయితే జిఎస్‌డిపి రూ. 2,77,286 కోట్లుగా ఉన్నపుడు 27.20 వరకు తేగలిగాము. 2007-08 లో డెట్ రూ. 82,479 కోట్లయితే జిఎస్‌డిపి రూ. 3,28,408 కోట్లు కాగా ఇది మరింత తగ్గి 25. 12 శాతానికి చేరుకుంది. 2008-09 లో డెట్ వచ్చి రూ. 93,568 కోట్లయితే జిఎస్‌డిపి రూ. 3,71,229 కోట్లు ఇది 25.20 శాతంగా వచ్చింది. 2009-10 రివైజ్డు ఎస్టిమేట్స్ ప్రకారం డెట్ రూ. 1,09,757 కోట్లు, జిఎస్‌డిపి రూ. 3,97,215 కోట్లు కాగా ఇది 27.63 శాతంగా ఉంది. 2010-11 బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో తేబోయే అప్పును కూడా కలుపుకుని చెబితే రూ. 1,22,832 కోట్లయితే, జిఎస్‌డిపి రూ. 4,36,937 కోట్లుగా ఉంది ఇది 28 .11 శాతానికి వస్తుంది.

గతంలో పర్సంటేజ్ క్రమక్రమంగా పెరిగింది. మేము తగ్గించడానికి చేసే ప్రయత్నంలో సంపూర్ణంగా సఫలీకృతులం అయ్యామని నేను చెప్పలేను గానీ అనేక కారణాల వలన, ప్రకృతి వైపరీత్యాల వలన, ఆదాయం కుంటుపడడం వలన తగ్గించడానికి ప్రయత్నం చేయడమే ఇందులో కనిపిస్తుంది. కొంచెం తగ్గించగలిగాము, ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉందనే మాట మనవిచేస్తున్నాను.

సా. 6.30

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ముఖ్యమంత్రి గారు జిఎస్‌డిపిలో లోన్స్ యొక్క పర్సంటేజ్ గురించి ఇయర్‌వైజ్ మాట్లాడారు. అయితే రాబడి తక్కువగా వున్న టైమ్‌లో అప్పుల మీద ఆధారపడ్డాము. ఈ రోజు రాబడి బాగా పెరిగింది. పెరిగిన టైమ్‌లో ఇంత మొత్తంలో లోన్స్ తీసుకురావడం అవసరమా ? రెండోది అసలు లోన్స్ తీసుకోకుండానే పరిపాలన జరుపుతారని ఆశించాము.

ఇంకొక విషయం ఏమిటంటే, ఇన్ని లోన్స్ తీసుకున్న తరువాత, రెవిన్యూ ఇన్‌కంలో ఇంత టాక్సెస్ పెంచి, రకరకాలైన ఫీజులు పెంచి, ప్రజల మీద భారం మోపవలసిన అవసరం ఏమొచ్చింది? అదయినా తగ్గాలి, లేక ఇదయినా తగ్గాలి కాని లోన్స్ పెరుగుతున్నాయి, ప్రజల మీద మోపే భారం కూడా పెరుగుతోంది. అటువంటప్పుడు ఇది ప్రజామోదమైన బడ్జెట్ ఎట్లా అవుతుందని అడుగుతున్నాను.

డా. కె. రోశయ్య : యాక్చువల్లీ నేను ఇందాక చాలా వివరాలలోకి వెళ్లకుండా స్థూలంగా, ఇంట్రడక్టరీ మాటలలోనే ఒక మాట చెప్పాను. అప్పు తేవడం తప్పని ఎప్పుడూ అనలేదు. నేను అపోజిషన్ లీడర్‌గా వున్నపుడు కూడా ఆ విధంగా అనలేదు, మీరు కావాలంటే అప్పటి రికార్డులను చూసుకోవచ్చు. మావాళ్లలోనే తొందరపాటుగా కొందరు ఏమైనా అన్నారేమో కాని అప్పు తేవచ్చు, దానిని క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌గా పెట్టాలి, రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌గా పెట్టకూడదు. స్నోలు, పౌడర్లు తెచ్చుకోవడానికి ఖర్చు పెట్టకూడదనేది మా వాదన. తెచ్చిన అప్పును ఏ విధంగా ఖర్చు చేస్తున్నాము అనే వివరాలు చెబుతాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఒకనాడు వారు అన్న మాట. నాకు ఇక్కడ వినపడుతున్న మాటలకు జవాబు చెప్పవలసిన అవసరం వుంది కదా. జవాబు చెప్పకపోతే చెప్పలేదని అంటారు. అంతే కాని మిమ్మల్ని ముగ్గులోకి లాగడానికో లేక వివాదం పెంచుకోడానికో కాదు. మామూలుగా వీరభద్రరావు గారు ఒక మాట అన్నారు. ఆ రోజు సంపద తక్కువగా వుంది, అప్పు తెచ్చుకున్నామని అన్నారు. ఈ రోజు కూడా అవసరమా అన్నారు. టాటా, బిర్లా, రిలయన్స్ అధినేతలు , ఇంకా ఏవో పెద్ద పెద్ద కంపెనీల వారున్నారు. వీరు ఇంత పెరిగిన తరువాత అప్పు తేవడం అవసరమా ? సంపన్న దేశాలైన అమెరికాతో సహా...

శ్రీ దాడి వీరభద్రరావు : వారు ప్రజల మీద భారం మోపడం లేదు కదా. వారి అప్పు వారు తెచ్చుకుంటున్నారు.

డా. కె. రోశయ్య : సరిగ్గా నేను చెప్పవలసిన జవాబు మీరే చెప్పారు. ప్రజల మీద భారం మోపకుండా అప్పుగా తెచ్చిన డబ్బును క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద పెట్టాలి. ఒక రూపాయి ఆస్తి వుంటే, రూపాయి అప్పు వుంటే సరిపోతుందనే భావనను గతంలోనే ప్రపంచంలోని మేధావులైన ఎకానమిస్టులు అందరూ చెప్పారు. మీరే చూడండి, మన రాష్ట్రంలో ఏ కారణమైనా కానీయండి, మన పరిస్థితి రూపాయి అప్పుకు 46 పైసల ఆస్తులకు జారిపోయింది. ఇది వాంఛితంగా చేసారని కాని, ఇంకొకటని కాని నేను అనను. ఇది వాస్తవమైన పరిస్థితి. అటువంటిది, మేము మళ్లీ బాధ్యతలు తీసుకున్న తరువాత రూపాయి అప్పు తెస్తే ఆ రూపాయికి సరిపడా ఆస్తులు వుండేటట్లు కృషి చేస్తున్నాము.

నేను ఒకటే మనవి చేస్తున్నాను. డవలపింగ్ కంట్రీస్ ఎక్కడైనా సరే అప్పు తెస్తారు కాని ఆ అప్పును ఖర్చు పెట్టే విధానం దగ్గర అభిప్రాయ భేదాలు వుంటాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా ఖర్చు పెడతారు. మీకు తెలుసు, ఊళ్లల్లో ఎట్లా వుంటుందో. నేను కూడా పల్లెటూరి నుంచి వచ్చాను. అన్నదమ్ములలో ఇద్దరు వుంటే, పెద్దాయన పోతూ పోతూ, చెరొక 5 ఎకరాల సారవంతమైన భూమిని ఇచ్చారు. ఇద్దరిలో అన్నయ్య ఆయన భార్య, ఇద్దరూ ఉదయాన్నే పొలానికి వెళ్లి కష్టపడడం వల్ల సంవత్సరానికి ఒక అర ఎకరం చొప్పున కొనేవారు. ఆయన తమ్ముడు కొంచెం సరదా పురుషుడు. ఆయన 5 ఎకరాలను నాలుగున్నర, నాలుగున్నరను నాలుగు చొప్పున చేసుకున్నాడు.

ఉదయం 11 గంటలకు నిద్ర లేస్తాడు, రాత్రి 11 గంటల వరకూ ఎక్కడెక్కడో తిరిగి లేటుగా ఇంటికి వస్తాడు, చాలా ఆదమరచి నిద్రపోతాడు. బజారులోకి వెళితే మంచి డీసెంట్‌గా సిల్కు చొక్కా వేసుకుని, గ్లాస్కో

పంచ కట్టుకుని వెళితే తప్ప సమాజం గుర్తించదని మెడలో ఒక చెయిన్ కూడా వేసుకునేవాడు. రిక్షా ఎక్కితే మళ్లీ వదిలిపెట్టేవాడు కాదు, సాయంత్రం వరకూ తనతో వుండాల్సిందే. అట్లా చేసి 5 ఎకరాలను 5 సెంట్లకు తీసుకొచ్చాడు. ఆయనతోపాటుగా సమానంగా ఆస్తిని పంచుకున్న సొంత అన్నయ్య 5 ఎకరాలను కష్టపడి 10 ఎకరాలు చేసాడు. మనం అనుసరించే విధానాన్ని బట్టి వుంటుంది కాని అప్పు తేకూడదని కాదు.

యాక్చువల్లీ ఎఫ్ఆర్బిఎం 2005లో మనం పాస్ చేసుకున్నాము. అందులో కండిషన్ ఏమి పెట్టుకున్నాము, అంతకు ముందు లాగ, అంచనా సరిగ్గా లేకుండా, కండిషనాలిటీ లేకుండా అప్పు పుడితే చాలు, తెచ్చుకోవచ్చు అనే ఫ్రీడమ్ వుండేది. అప్పట్లో ఒక సందర్భంలో, నేను ఇప్పుడే చంద్రబాబు నాయుడు గారికి హౌజ్లో చెప్పాను. నేను వారి పేరు చెప్పను కాని, వారేమన్నారంటే ఆ రోజులలో అప్పు తెస్తున్నాము అంటే, మిమ్మల్ని చూసి ఎవరిస్తారు అప్పు, నన్ను చూసి ఇస్తారని అన్నారు. నేను చెప్పాను, ఎస్, మిమ్మల్ని చూసి ఇస్తారు, మమ్మల్ని చూసి ఇవ్వరని.

శ్రీ అరికెల నరసారెడ్డి (నిజామాబాద్) ః చెన్నారెడ్డి గారి టైమ్లో మీరు కూడా అప్పు తెచ్చుకున్నారు కదా.

డా. కె. రోశయ్య ః చెన్నారెడ్డి గారి టైమ్లో వరల్డ్ బ్యాంకుకు వెళ్లి సైక్లోన్ రిలీఫ్ పేరుతో సిఇఆర్పి ప్రాజక్టు క్రింద మొట్టమొదటిసారిగా అప్పు తెచ్చారు, అది ఒక అద్భుతమైన ప్రయత్నం . ఆ ప్రయత్నం ద్వారా మన కృష్ణా గోదావరి తీర ప్రాంతం అంతా తుఫాను తాకిడికి దెబ్బ తిన్న రోడ్ల నిర్మాణం కాని, ఇరిగేషన్ సౌకర్యాలు కాని, పడిపోయిన ఇళ్లను కట్టించుకోవడం కాని, ఇట్లా మనం ఎన్నో పనులను చేసుకున్నాము. అప్పు తెచ్చుకుంటే ఆ రకంగా వాడుకోవాలనే కాని, మరొకటి కాదు.

ఎఫ్ఆర్బిఎం ప్రకారం ప్రతి సంవత్సరం జిఎస్డిపి మీద 3 శాతానికి మించకుండా లోన్ తెచ్చుకోవచ్చు. అది కండిషన్. అయితే ఇంకా 5 నుంచి 6000 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకోవడానికి మనకు వీలుండి, అర్హత వుండి, పొదుపుగా కార్య క్రమాలను నిర్వహించుకున్నాము. మొన్న మనకు డిప్రెషన్ వచ్చిన తరువాత కేంద్రంలో అడిగాము. మేము పర్మిటెడ్ లెవెల్కు మించకుండా, ఇంకా తక్కువగానే అప్పు తెచ్చుకుని మేనేజ్ చేసాము కాని ఇప్పుడు ఇబ్బందులలో వున్నాము కాబట్టి మాకు కొంత సహాయం చేయండి, మాకు ఇది వరకు వున్న ఎలిజిబిలిటీ ప్రకారం, లెఫ్ట్ ఓవర్ బ్యాలెన్స్ ఇవ్వండని అడిగితే, వారన్నారు, అట్లా కుదరదు, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మార్చి 31 నాటికి లెక్క అయిపోతుంది, మీరు బాగా మేనేజ్ చేసుకుని వుండవచ్చు, అప్పుడు చేసాము, ఇప్పుడు చేయలేకపోతున్నాము, ఆ బాకీ ఇవ్వండని అనడం సరికాదు అన్నారు.

కాబట్టి మనం తెచ్చుకున్నది కొంచం జాగ్రత్తగా బ్యాలెన్స్ చేసుకుంటూ మేనేజ్ చేసుకున్నామనే మాట కాని, మరొక మాట కాదు. 2004-05 నుంచి 2008-09 వరకు రూ.34,819 కోట్ల అప్పు తీసుకొచ్చాము. అయితే ఇదే కాలానికి ప్రభుత్వం మూలధన వ్యయం రూపంలో రూ.46,120 కోట్లు మేరకు ఆస్థులను సృష్టించాము. గతంలో 2000-04 వరకు, రూ.34,865 కోట్ల అప్పులు తీసుకురాగా, అందులో కేవలం రూ.15,853 కోట్లను ఆస్థులకు ఖర్చు పెట్టారు, మిగతావి రెవిన్యూ ఎక్స్పెండిచర్ క్రిందకు పోయింది. దీనికి సంబంధించి కావలసినంత లంబా చోడా వివరాలు వున్నాయి. బహుశ మీకు అక్కర లేదనుకుంటాను. గతంలో బడ్జెటు మీద 17.27 శాతం అప్పు వుండేది. దానిని గ్రాడ్యువల్గా తగ్గించి, 9.95 శాతానికి

తీసుకురాగలిగాము. వీరభద్రరావు గారు చెప్పినట్లుగా, ఆదాయం పెరుగుతున్నపుడు ఇంత అప్పు తేవలసిన అవసరం లేదు, అది చాలా మంచి సలహా. కాని అసలు అప్పే లేకుండా జరగదు. మనం 17.27 శాతం నుంచి 9.95 శాతానికి తీసుకురాగలిగాము. 2010-11లో, మా ఆలోచన, అంచనా, ప్రయత్నమూ ఏమిటంటే ఆ 9.95 శాతాన్ని 8.06 శాతానికి తగ్గించాలని. ఈ బడ్జెట్‌లో మేము తలపోసే కార్యక్రమాలన్నీ కూడా నిర్ధారించుకున్నాము.

సా. 6.40

అధ్యక్షా, బహుశా, ఇంత ఎక్స్‌ప్లనేషన్ అవసరం లేదు. బారోయింగ్స్, నెట్ బారోయింగ్స్‌లో నుండి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పర్సంటేజ్‌వైజ్, ఇయర్‌వైజ్‌గా క్రిందటి 15 సంవత్సరాల నుండి ఉంది. రాజేంద్రప్రసాద్‌గారు బాగా సహకరిస్తున్నారు.

(శ్రీ దాడి వీరభద్రరావుగారు నవ్వుతూ, సభ్యులు సహకరించినా తప్పేఅని అన్నారు)
(సభలో నవ్వులు)

బాగా సహకరిస్తున్నారని కాంప్లిమెంట్ ఇప్పుడే చేస్తున్నాను. మరొక మాట ఏమంటే, ఇక్కడ, అక్కడ బయట మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం ఏదో భూములు అమ్మి డబ్బు సంపాదిస్తోంది. ఆస్తులు లేకుండా చేస్తోందని అన్నారు. చరిత్ర చూస్తే, 2002లో ఆనాడు ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. పెద్ద ఎత్తున ఎంత ప్రయత్నం చేసినా కాపాడ లేకుండా ఉన్నాము. కొన్ని దురాక్రమణకు గురవుతున్నాయి. కాపాడుకొనే ప్రయత్నంలో కొన్ని విఫలమవుతున్నాయి. చిన్న చిన్న భూములను అమ్మి డబ్బు తీసుకుంటే మంచిదని 2002లో ఆ నాటి ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. మేము ఇవ్వలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్పష్టంగా బడ్జట్ ప్రపోజల్ శాసన సభలో పెట్టేటప్పుడు ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఇది, మనం అప్పు తెచ్చుకోవడానికి ఇంత ప్రయత్నం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నుండి మనకు ఎంత వస్తుంది, అవి కాక భూమలను అమ్మడం ద్వారా ఇంత వస్తుందనేది లెక్కలలో పెట్టి చూపించి, చూపించిన దానికన్నా ఒక్క రూపాయి కూడా ఎప్పుడూ అదనంగా రావడం జరగలేదు. చివరకు భూములు అమ్మితే డబ్బు రాలేదు. ఎందుకంటే ఆ సమయంలో రేట్లు పడిపోయాయి. కాబట్టి ఆ పద్దు కూడా తీసివేద్దామని అనుకున్నాము. భూములు అమ్మడం అనేది కొత్త ప్రక్రియ కాదు. భూములు విలువైనవి కావాలి. ఒకవైపు భూములను సేకరిస్తున్నాము. పేదలకు ఇళ్ల స్థలాల కోసం, ఇతరత్రా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం సేకరిస్తున్నాము. మనకు కావలసిన చోట్ల సేకరిస్తున్నాము. అదే సమయంలో దురాగతం, అన్యాక్రాంతం అవుతున్న భూములను అమ్మి చేద్దామని తప్ప, మరొకటి కాదని మనవిచేస్తున్నాను.

మనం బడ్జట్‌ని రూపకల్పన చేసేటప్పుడు 13వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్ట్ బహిర్గతం కాలేదు. దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేయలేదు.సదరు రిపోర్ట్ సబ్మిషన్ కాలేదు. అందువల్ల అంచనా మాత్రం తీసుకొన్నాము. మామూలుగా 2010-11వ సంవత్సరంలో ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు రూ.1,161 కోట్లు లభించగలదని అంచనా వేస్తే, 13వ ఆర్థిక సంఘ సిఫారసులు వచ్చిన తరువాత రూ.1,161 కోట్లయితే రూ.1,368 కోట్లు లభించే అవకాశం లెక్కల ప్రకారంగా ఉంది. ఇంకా అదనంగా కేంద్ర ప్రభుత్వం నుండి పంపిణీలో మనకు కొంత వస్తుంది. అంతేకాకుండా, 13వ ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు స్మాల్ సేవింగ్స్ ఏమయితే ఉన్నాయో, వాటి మీద వడ్డీ రేటు రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌తో సుమారు 2006-07వ సంవత్సరం నుండి కూడా వర్తించేటట్లు 9 శాతానికి తగ్గించామని చెప్పాము. 2010-11వ సంవత్సరానికి సుమారు రూ.164

కోట్లు వడ్డీ రాయితే మనం ఊహించిన దానికి లభ్యమవుతుంది. 13వ ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్రానికి కేంద్రం నుండి పన్నులలో రాష్ట్ర వాటా ఇతర గ్రాంట్ల క్రింద రూ.1,14,148 కోట్లు లభిస్తుంది. ఇంతకుముందు ఉన్న ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు 2005 నుండి 2010 మధ్య కాలంలో రూ.50,353 కోట్లు లభించవలసి ఉండగా వాస్తవంగా రూ.57,101 కోట్లు లభించింది.

దీని మీద 13వ ఆర్థిక సంఘ సిఫారసు చేసిన రూ.57,042 కోట్లు అధికంగా ఉంటుంది. అది 13వ ఫైనాన్స్ కమీషన్ మాన్‌డేటరి సిఫారసుగా ఆమోదించడం జరిగింది. అంచనా వేసిన దానికన్నా కొంచెం తోడ్పాటు కేంద్రం నుండి వచ్చేదానికి అవకాశం ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని సర్వేసర్వత్రా ఆందోళన ఉంది. మరీ మహిళా లోకం చాలా కసురుకుంటూ ధరలు పెరిగాయని, జీవన వ్యయం పెరిగిందని అంటున్నారు. ఎందుకంటే ఇబ్బంది వారికే కాబట్టి బాధపడుతూ ఉన్నారు. వాటిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వంలో ఒక పద్ధతి ఉంది ఏ ధర పెరిగితే ఆ వస్తువును మేము ఖరీదు చేసి వ్యాపారం చేస్తామని అనడం, అది సరైనది కాదు. అది ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. మార్కెట్ రెగ్యులేట్ చేయడానికి చట్టపరమైన చర్యలు తీసుకొని అన్యాక్రాంతంగా ధరలు పెరుగుతూ ఉంటే, ఖచ్చితంగా శిక్షించడం ద్వారా కొన్ని సందర్భాల్లో వ్యవసాయోత్పత్తి చేసే వ్యవసాయదారుడికి కూడా ఉత్పత్తికి తగిన ఖర్చు రాకుండా ఉంది.

ఉల్లిపాయల ఉత్పత్తికి సంబంధించి తమకు తెలిసిందే. ప్రత్యేకంగా కర్నూలు వాసుల సంగతి తెలిసినదే. మార్కెట్‌లో రూ.20కి కేజి ఉన్న రోజున, రైతు పండించిన దానికి మార్కెట్‌లో తీసుకొన్న రేటు రూ.1.50. ఆ రేటుకి అమ్మవలసి వచ్చింది. రైతులు చాలా ఆందోళన పట్టారు. ఉల్లి వ్యవసాయం అవసరం లేదని కూడా అనుకున్నారు. అటువంటి సమయంలో ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ ద్వారా రైతుకు కనీసం రూ.4 లేక రూ.5 వచ్చేటట్లు ప్రయత్నం చేసి మార్క్‌ఫెడ్ ద్వారా తిరిగి వినిమయదారుడికి హెచ్చు భారం కాకుండా రూ.7, రూ.8కి అమ్మేట్లు ట్రాన్స్‌పోర్టేషన్ బాధ్యత తీసుకొని కొన్ని లిమిటెడ్ ఏరియాల్లో పెట్టడం జరిగింది. రైతుకు ధర తగ్గినప్పుడు ఆ విధంగా ఇవ్వాలి. ఉదాహరణకి, నిన్న గుంటూరు జిల్లా నుండి రైతులు, రైతు ప్రతినిధులు అన్ని పార్టీలకు సంబంధించిన రైతాంగం వచ్చారు. ఈ రోజు కృష్ణా జిల్లా నుండి వచ్చారు. ధాన్యంలో కొన్ని వెరైటీస్‌కి మినిమం సపోర్ట్ ప్రైస్ లేకుండా ఉంది. గత సంవత్సరం ఆకాశాన్ని అంటిన ధరలు వచ్చాయి. ఈ సంవత్సరం ఆ ధర కూడా రాలేదు. అసలు ఎంఎస్‌పి., రాలేదని అంటున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని మంత్రి కృష్ణారావుగారికి చెప్పాను. వెంటనే అధికారులతో మాట్లాడి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా ఎఫ్‌సిఐ., ఎంఎస్‌పి ఇవ్వాలని చెప్పడం జరిగింది. వారికి చెప్పి ఎఫ్‌సిఐ.,తో మాట్లాడి బయట ప్రత్యేక సెంటర్స్ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేసి ఇంటర్‌వెన్షన్ ద్వారా చేయడం జరిగింది. తరువాత మార్కెట్‌లో రావడం లేదని రైతులు ఆందోళనలు పడుతున్నారు.

కాబట్టి మేము కొంటామనీ, లేదు బియ్యం ధరలు పెరిగాయి, మేము బియ్యం వ్యాపారం చేస్తామంటే ఇది ప్రభుత్వ అధికారంలో వ్యాపారం ఎలా ఉంటుందో అందరికి తెలియనిది కాదు. అలాకాకుండా మార్కెట్‌లో ఇంటర్‌వెన్షన్ కావడం ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఇబ్బందులు లేకుండా చేయడం ద్వారా మార్కెట్‌ని కంట్రోల్ చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నాము. నిలువల మీద దాడులు కంటిన్యూస్‌గా జరుగుతున్నాయి. అది కూడా రియలిస్టిక్‌గా ఉండాలి. అన్‌రియలిస్టిక్ వెళ్లకూడదు. రైతులు పంట పండించుకొని ధాన్యం మర పట్టించుకోవడానికి తీసుకువెళుతూ ఉంటారు. మన వాళ్లకి జాగ్రత్తఅని చెబితే, వారు అతి జాగ్రత్తగా వ్యవహరిస్తారు. ఏదో కేసు బుక్ చేయాలని అలా కొన్ని చేస్తూ ఉంటారు. పెద్దవి

వదిలిపెడతారు. అలాకాదు. అక్రమ నిల్వలు పెట్టుకొని ట్యాక్స్ కట్టకుండా ప్రజలను మభ్య పెట్టి అధిక ధరలు రాబట్టేవారు ఎవరయితే ఉంటారో వారిపై తరచూ చర్య తీసుకోవడం జరుగుతుంది. ఆ వ్యవహారం కూడా చేస్తున్నారు.

సా.6.50

అధ్యక్షా, ఈ మధ్యనే వ్యాట్‌ను కొంత పెంచినప్పుడు కూడా సామాన్య మానవుడిని దృష్టిలో పెట్టుకొని అతని మీద భారం పడకుండా ఉండడానికి శత విధాల ప్రయత్నం చేశామనే మాటను మనవి చేస్తున్నాను. మోటారు వెహికల్స్ మీద వ్యాట్ పెంచితే సామాన్య మానవునికేమీ భారం ఉండదు. రూ.ఐదారు లక్షలు పైగా ఖర్చు పెట్టి కార్లు కొంటున్నారు. హైదరాబాదులో కార్ల అమ్మకం ఎంత పెద్ద ఎత్తున జరుగుతుందంటే హయస్ట్ ఇన్‌ది కంట్రీ అనే విషయం మనందరికీ తెలుసు. కొత్తగా ఎన్ని షోరూంలు వస్తున్నాయో కూడా మనందరికి తెలుసు. ఈ మధ్య ఒక ప్రోగ్రాంకు వెళ్లి వస్తుంటే సిటీకి చాలా దూరంలో మారుమూల ఉన్న ఫోర్డు షోరూంను చూశాను. ఇంత మారుమూల ప్రాంతంలో పెడితే ఇక్కడికెవ్వరు వస్తారని ప్రశ్నిస్తే, కార్లు కావలసిన వాళ్లకి ఈ అడ్రస్ తెలుసు కాబట్టి టెలిఫోన్ చేసి వస్తారు. ఫోర్డు, బెంజి కార్లు కావలసిన వాళ్లు అవి ఎక్కడ దొరుకుతాయో తెలుసు కాబట్టి ఏ మారుమూల ఉన్నా వస్తారని ఆ షోరూం యజమాని తెలియపరచడం జరిగింది. దారిన పోయేవాళ్లు మాతో పని లేని మీలాంటి వాళ్లకు ఈ అడ్రస్ తెలియదు కాని కార్లు కొనేవాళ్లకు తప్పనిసరిగా తెలుసు కాబట్టి మా కార్ల అమ్మకాలకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. సామాన్యమానవునికి భారం లేకుండా వీటి మీద కొంత రీజనబుల్‌గా వ్యాట్‌ను పెంచడం జరిగింది.

శ్రీ బి. మోహన్ రెడ్డి :(మైక్ లేకుండా) అధ్యక్షా, ఎంత ఎక్కువ కార్లు కొంటే అంత ఎక్కువ ట్రాఫిక్ జాం అవుతుంది.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, మోహన్‌రెడ్డి గారు చెప్పింది కూడా వాస్తవమే. బెంగుళూరులో వచ్చిన పరిస్థితి ఇక్కడ తలెత్తకుండా ఉండడానికి ప్రభుత్వం అనేకరకాల ప్రయత్నాలు చేస్తుంది. ఆసియా ఖండంలోనే పొడవైన 11.46 కి.మీ నిడివి గల ఫ్లైఓవర్‌ను శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు వెళ్లడానికి నిర్మించడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వనాలు)

అదే విధంగా, పి.వి. నరసింహారావు హై-వే. భవిష్యత్తులో ఎదురు కాబోయే ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇటువంటివి చాలా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చేపట్టడానికి ప్లాన్ చేస్తున్నాం. అయినా కొన్ని సమస్యలు వస్తూ ఉంటాయి. సమస్యలు రావని అనను కాని వాటిని అధిగమించేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తామనే మాటను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఫ్రిజ్‌లు, డీ-ఫ్రీజర్లు, వాషింగ్ మెషిన్లు లాంటి మోడరన్ ఎక్విప్‌మెంట్లను సాధారణ కుటుంబీకులు కూడా కొనే స్థాయికి ఎదగాలనేది నా మనస్సులో ఉన్న మాట. ఈ ఆలోచన మీది, మాది, మనందరిది. కాని, ఇప్పట్లో ఆ పరిస్థితి లేదు కాబట్టి సంపన్న వర్గాలు వాడే వాటి మీద 2 శాతం వ్యాట్ పెంచితే అది సామాన్య మానవుని మీద పడే భారం కాదు. గత ఐదు సంవత్సరాలలోను ఏ విధమైన పన్నులు పెంచకుండా, ఆర్టీసీ ఛార్జీలు పెంచకుండా, విద్యుత్తు ఛార్జీలు పెంచకుండా ఉన్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటి మాత్రమే అని సగర్వంగా చెప్పగలను.

(హర్షధ్వానాలు)

అధ్యక్షా, నేను ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సందర్భంలో స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారితో విబేధించేవాడిని. ఆయన ఎంత సేపటికీ క్రొత్త పన్నులు వేయవద్దు వీలుంటే ఇంకా తగ్గిద్దామనేవారు. అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం ఎట్లా వస్తుందని నేను అనే వాడిని. మామూలుగా, ప్రజల ఇబ్బందులను చూచి వాగ్దానాలు చేయడంలో ఆయన అపర కర్ణుడు. ప్రజలు ఏమడిగినా యస్, శాంక్షన్డు అనే వారు. డబ్బు ఎట్లా అని నేనంటే ఎట్లాగో సర్దుదాంలే అనే వారు. ఎప్పుడు ఇవ్వం కదా అంటూ క్రొత్త పన్నులు మాత్రం వేయవద్దనేవారు. అట్లా జరిగిపోయింది. మొత్తం మీద ఆయిల్ రేట్లు ఎన్నిసార్లు పెరిగాయో ఆలోచించమని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఆయిల్ రేట్లు ఎన్నిసార్లు పెరిగినా ఆగి, ఆగి సంపన్నవర్గాలవారు ప్రయాణం చేసే హయ్యర్ క్లాసులకు పెంచి, వేరే ట్రాన్స్‌పోర్టు లేకుండా ఆర్టీసీ పైననే ఆధారపడి ప్రయాణించే సామాన్యప్రజలకు మరీ భారం కాకుండా ఉండే విధంగా కొంచెం ఛార్జీలు పెంచాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, హైదరాబాదులో రూ.2లుగా ఉన్న టికెట్టును రూ.4లు చేశారు కదా.

డా. కె. రోశయ్య : సీతారాములు గారూ, మీ ఆలోచన చెప్పేటప్పుడు నేను సావధానంగా వింటాను. ఎవ్వరికైనా రూపాయకు 100 పైసలే ఉంటాయి కదా. మాకేమో రూపాయకు 200 పైసలు, మీకేమో 100 పైసలుంటాయా? రూపాయి రూపాయే కాబట్టి ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలనేది ఆలోచించాలి. మీరూ, మేమూ పరిపాలన చేస్తున్నాం. ఎవరు పాలించినా అందరికి ఒకటే సూత్రం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అయితే పెంచుతామంటారా?

డా. కె. రోశయ్య : అధ్యక్షా, చాలా కాలం తరువాత సామాన్య ప్రజల మీద ఎక్కువ భారం పడకుండా అతి తక్కువ మోతాదులో ఉండేటట్లు జాగ్రత్త తీసుకున్నామనే మాటను హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. యాక్చ్యువల్లీ, బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు చేసే ఎక్సర్‌సైజ్‌లలో 2010-11వ సంవత్సరానికి కేంద్రప్రభుత్వ వాటాగా రాష్ట్రానికి రూ.14,505కోట్లు రాగలదని అంచనా వేశాం. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత చూస్తే రూ.14,505కోట్లకు బదులు రూ.14521కోట్లు మన రాష్ట్ర వాటాగా వస్తుందని తెలిసింది. అంటే అనుకున్న దాని కంటే కొంచెం అదనంగా వస్తుంది కాబట్టి మన ఎస్టిమేట్స్ ఊహకు విరుద్ధంగా, ఆకాశంలో గాలిలో విహారం చేసేటట్లుగా లేవని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మోస్ట్ రియలిస్టిక్ వే లోనే అంచనా వేస్తున్నామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ మధ్య ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధానమంత్రి నుండి కేంద్రంలోని మంత్రులందరినీ కలిసినప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలు, కేంద్రం సహాయం అందించే పథకాల విషయంలో రాష్ట్రానికి ఇతోధిక సహాయం చేయడానికి కేంద్ర మంత్రులందరూ సుముఖత చూపారనే విషయాన్ని మరొకసారి తెలియచేస్తున్నాను. ఇంకా సాధ్యమైనంతవరకు అధికంగా సాధించుకొనే దానికి నిరంతరం ప్రయత్నం చేస్తామనే మాటను హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, డీజిల్ రేట్లు పెరగడం, నిర్వహణ ఖర్చు పెరగడం, ఉద్యోగుల జీతాలు పెరగడం వల్ల ఆర్టీసీ సర్‌వైవ్ కావడానికి .. ప్రభుత్వం ఇవ్వవలసిన అసిస్టెన్స్ ఇస్తూనే కొంచెం ప్రజల దగ్గర నుండి కూడా రాబట్టేందుకు

చాలా తక్కువ మోతాదులో ప్రజల మీద భారం మోపేందుకు ప్రయత్నం చేశాం. పన్నులు పెంచడం ద్వారా ప్రజలను ఇబ్బంది పెట్టడం, పీడించడం ఈ ప్రభుత్వ విధానం కాదని మనవి చేస్తున్నాను. నేను ఒక మాట ఇంతకు ముందు చెప్పాను. బహుశా రిపిటీషన్ అయినా తప్పు లేదు. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా, కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన స్వర్గీయ రాజగోపాలాచారి గారు మహా మేధావి. వారితో నాకు కొంచెం పరిచయం కలిగి ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రభుత్వాలు పన్నులు వేసేటప్పుడు "తేనెటీగ-పుప్పొడి(మకరందం)" ధర్మాన్ని పాటించాలని చెప్పేవారు. వారు ఎలాబొరేట్ చేసిందేమిటంటే.. పుష్పం పుప్పొడిని కలిగి ఉంటుంది. ఆ పుప్పొడి మీద తేనెటీగ ఆధారపడి జీవించాలి. ఆ తేనెటీగ ఏ యూనివర్సిటీలోను పి.హెచ్.డీ., కాని డబల్ ఎం.ఏ.,కాని చేయకుండానే సృష్టిలోనే భగవంతుడు ఇచ్చిన సృజనాత్మక శక్తి ప్రకారం ఏ పుష్పం మీద వాలినా తనకు ఆకలి తీరేంతవరకు కాకుండా పుష్పం కళ తప్పకుండా ఉండేంతవరకు మాత్రమే పరిమితంగా పుప్పొడిని తీసుకుంటుంది. ఇంకా కావాలంటే మరొక పుష్పం మీద వాలదామనే స్పృహ కలిగి ఉంటుంది. ప్రభుత్వాలు కూడా అలానే ఉండాలనే వారు. ప్రజలు భరించకలుగుతారా? ఎంత పన్ను వేయాలనే దాని మీద ప్రభుత్వాలు జాగ్రత్తగా ఉండాలని రాజగోపాలాచారి గారు చెప్పిన సూక్తి ఎప్పుడూ మనస్సులో మెదలుతోంది. ఇతను ఒట్టి పిసినారన్న మాటను విన్నాను. వారు పిసినారన్నా..

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు పిసినారు కాదు. కొన్ని కోట్లు ఇచ్చి కష్టాలలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. రోశయ్య గారు పిసినారు కాదు.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, ఆ మాట అన్నందుకు శ్రీనివాసులు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. స్వర్గీయ రాజగోపాలాచారి గారు చెప్పిన సూక్తి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు నా మనస్సులో ఎప్పుడూ అప్పర్‌మోస్ట్‌గా ఉంటుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ వెలిబుచ్చిన అభిప్రాయాలను స్వయంగా వినేందుకు ఆస్కారం లేకపోయినా ఇక్కడున్న మా అధికారులు అన్నీ నోట్ చేసి ఇచ్చారు. సభ్యులు చేసిన నిర్మాణాత్మకమైన సూచనలను దృష్టిలో పెట్టుకొని అవి ఎవరు చేసినా.. వీరభద్రరావు గారు చేశారా, సీతారాములు గారు చేశారా, మోహన్‌రెడ్డి గారు చేశారా, నాగేశ్వరరావుగారు చేశారా అనే తేడా లేకుండా గౌరవ సభ్యులందరికి సమానమైన గౌరవం ఇచ్చి తగు రీతిలో పరిశీలన చేసి ఎక్కడైనా సవరించుకోవాల్సి వస్తే బేషజాలకు పోకుండా అవసరమైనప్పుడు మార్పులు చేసుకోవడం, మార్పు చేయాల్సిన అవసరంలేదని భావిస్తే ఆ విషయాన్నే సదరు సభ్యులకు తెలియచేసేందుకు ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్ పైన జరిగిన చర్చలో ప్రత్యక్షంగా లేకపోవడం నాకు వెలితిగానే ఉంది కాని పరిస్థితుల ప్రభావం వల్ల అసెంబ్లీలో ఉండాల్సి వచ్చింది కాబట్టి అన్యదా భావించవద్దని కోరుతూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలోను, ఇక్కడా ఒకేరోజు మాట్లాడితే అలిసిపోతారనుకున్నాం కాని అలవలేదు. ఇంకా హుషారుగానే మాట్లాడుతున్నారు. ఇది వాస్తవం. ఆర్థిక శాఖ మంత్రిగా రోశయ్య గారు ఉన్నంతసేపు వారు ఎన్ని పన్నులు వేసినా పరవాలేదు. ఇప్పుడు రోశయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత పన్నులు వేయని ముఖ్యమంత్రిగా, పన్నులు పెంచనటువంటి ముఖ్యమంత్రిగాపేరుతెచ్చుకుంటారని ఆశిస్తున్నాం.

రా.7.00

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రాజాజీగారి గురించి చెప్పారు. ఆ ఆశయాన్ని నెరవేర్చడంలో తగినంత శ్రద్ధ చూపించాలి. కమర్షియల్ ట్యాక్స్ సరిగా ఫాలో అయ్యారా, లేదా? వ్యాట్ గురించి సామాన్యుల మీద ఎక్కువ పడలేదని చెప్పారు. కార్ల గురించి వదలి వేయండి. బియ్యం పప్పుల, ఉప్పులు వంటి వాటి మీద కూడా వ్యాట్ పెంచడం వల్ల రేటు చాలా పెరిగింది. డిపార్ట్‌మెంట్ స్టోర్స్‌లో ప్యాకింగ్ చేస్తే దానికి 14.5 శాతం కట్టవలసి వస్తుంది. సామాన్య మానవులు కూడా ఈ వ్యాట్‌లోకి వచ్చే పరిస్థితి ఉంది.

గ్రామాల గురించి మాట్లాడడం లేదు. మున్సిపాలిటీలలో, పట్టణాల గురించి చెబుతున్నాను. వాటి విషయంలో కొంచెం రివైజ్ చేసి రీకన్సిడర్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. కర్నాటక, ఒరిస్సా, కేరళ, వెస్ట్‌బెంగాల్ మొదలైన చోట్ల పప్పులు మొదలైన వాటి మీద ట్యాక్సేషన్ చాలా తక్కువగా ఉంది. దానిని స్టడీ చేసి నిత్యావసర వస్తువుల మీద పన్నుల భారాన్ని పెంచకుండా ఉండడానికి తగినంత ప్రయత్నం చేస్తే బాగుంటుంది. అదేవిధంగా ఎఫ్ఆర్‌బిఎమ్‌లో కూడా క్లారిఫికేషన్ అడిగాను. మూడు శాతం దాటి ఉండకూడదని వచ్చింది. దానికి ఇన్సెంటివ్‌గా రూ.700కోట్లు కేంద్రప్రభుత్వం ఇస్తుంది. లాస్ట్ ఇయర్‌కి రూ.721 కోట్లు అని అనుకుంటున్నా, ఆ అమౌంట్ ఇస్తామని ముందు కాన్‌సెంట్ ఇచ్చారు. తరువాత ఒక షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు పేపర్‌లో చూశాము. మూడు శాతం అనుకొని ఇచ్చాం . అది 3 శాతం దాటిపోయింది. మీరు తీసుకున్న డెట్సులో అన్నీ కూడా. మేము ఇచ్చిన ఇన్సెంటివ్స్‌ను క్యాన్సిల్ చేస్తున్నాము. రూ.700కోట్లు తాలూకూ అమౌంట్‌ను తిరిగి రికవరీ చేయాలనే నోటీసు మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన మాట వాస్తవమా ? దాని గురించి చెప్పండి.

రైల్వేకి సంబంధించి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్న సమయంలో 50 శాతం కట్టుకుంటామని రైల్వే డిపార్ట్‌మెంట్‌కి ఆయన చెప్పారు. ఆ విధంగా కొన్ని శాంక్షన్సు అయినట్టుగా వచ్చింది. దానికి సంబంధించి బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు. కేంద్ర ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రిగారు కమిట్ అయిన అమౌంట్ ఎంత? ఎంత మేరకు అమౌంట్ చెల్లించవలసిన అవసరం ఏర్పడింది. దాన్ని ఏ రకంగా చెల్లిస్తారు? ఎక్కడ ప్రొవిజన్ చూపిస్తారు? ఎన్ని సంవత్సరాలలో చెల్లించాలని అనుకున్నారు?

డా. కె. రోశయ్య : మనకు 12వ ఫైనాన్స్ కమీషన్ సిఫారసుల మేరకు 3 శాతం చెప్పిన మాట కరెక్ట్. కాని ఈ మధ్యలో అంతర్జాతీయంగా వచ్చిన ఫైనాన్షియల్ డిప్రెషన్ వల్ల దాన్ని 3.5 శాతంగా ఎన్‌హాన్స్ చేశారు. తరువాత 4 శాతం కూడా చేశారు. అలాగే మనకు ఎఫ్ఆర్‌బిఎమ్ కండిషన్సు ప్రకారంగా loans తెచ్చుకోవాలి. మనం లెఫ్ట్ ఓవర్ బ్యాలెన్స్ ఉంది. ఆ లెఫ్ట్ ఓవర్ బ్యాలెన్స్ రూ.701కోట్లు పెనాల్టీ కాదు. మనం ఇచ్చిన దాని నుండి మినహాయించు కుంటామని అన్నారు. దాని గురించి నెగోషియేట్ చేస్తున్నాము. వారిని అంగీకరింపచేయడం జరుగుతుందని అనుకుంటున్నాము.

రైల్వేస్‌కు సంబంధించి రైల్వే బడ్జెట్ ఎక్జిక్యూషన్ టేకప్ చేసేటప్పుడు మ్యాచింగ్ ఇవ్వాలి. రైల్వే ప్రాజెక్ట్ శాంక్షన్ చేస్తే ఒకటి లేక రెండు సంవత్సరాలలో అయ్యేది కాదు. సర్వే పీరియడ్, క్లియరెన్సులు మొదలైన వాటికి సమయం పడుతుంది. మమతాబెనర్జీగారిని పార్లమెంట్ సభ్యులు ఇర్‌రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీ అందరూ కలిసి మాట్లాడారు. నేను మేడమ్‌తో విడిగా క్లియర్‌గా మాట్లాడాను. ఆమె కూడా ఆంధ్రప్రదేశ్‌కు సహాయం చేస్తానని మాట ఇచ్చారు. గత 40 సంవత్సరాలలో రైల్వేశాఖలో ఇంత పెద్ద యెత్తున సహాయం ఎప్పుడూ చేయలేదు.

దానికి సంబంధించి వెంటనే మన బడ్జెట్‌లో చేసేది కాదు. సప్లిమెంటరీ డిమాండ్స్ ఎందుకు పెట్టుకున్నాం? బడ్జెట్‌లో లేని ప్రొవిజన్ ఏదైనా ఉంటే ఎక్స్‌జెన్సీ గురించి పెట్టవలసి వస్తే దానికి ప్రొవిజన్ పెట్టుకునే సర్దుబాటు ఎప్పుడూ ఉంటుంది. రాజ్యాంగంలో ఆ ఫ్లెక్జిబిలిటీ ఉంది. వారు బడ్జెట్‌లో ఎంత ఇస్తారు? దానిలో మన షేర్ ఎంత ఉండాలి? ఏ కార్యక్రమం కోసం ఉండాలి? ఇవన్నీ చూసి as and when our share is provided in the budget, we will stick on to the promise. ఆ రకంగా చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావుః ధరల స్థిరీకరణ మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ సిస్టమ్ లింక్ అయి ఉన్నాయి. మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ గురించి మాట్లాడారు. ధరల స్థిరీకరణ అనేది ఏర్పాటు చేసి అవసరమైన పరిస్థితులలో ఆ సరుకులను కొనుగోలు చేసి దానిని ప్రజలకు అందించే ఏర్పాటు చేస్తే బాగుంటుందని గతంలో మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది. దానికి ప్రొవిజన్ కల్పిస్తారని అనుకున్నాము. అది కనిపించడం లేదు. సప్లిమెంటరీ దానిలో అయినా పెట్టే ప్రయత్నం చేస్తారా? ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కు సంబంధించి బెల్ట్ షాపులు పెరిగిపోయి చాలా సోషల్ ఈవిల్‌నెస్ పెరిగిపోయింది. వాటిని కంట్రోల్ చేస్తారనే ఆశ రాష్ట్ర ప్రజలలో ఉంది. అది భరించలేనంతగా పెరిగిపోయింది. ఇంతకుముందు రాజకీయం కోసమే చేసే వారు. ఇప్పుడు భరించలేని పరిస్థితులు వచ్చాయి. ఈ రోజు మద్యపాన నిషేధానికి ఎవరైన పూనుకొని ఉద్యమం చేస్తే సక్సెస్ అవుతుంది. కాబట్టి దానిపై శ్రద్ధ తీసుకొని అనాథరైజ్డ్ షాప్స్‌ను తొలగించాలని కోరుతున్నాను. మానసికంగా మీరు దీనికి వ్యతిరేకము. అయినప్పటికీ మద్యపానానికి మీరు వ్యతిరేకం కాబట్టి ప్రస్తుత పరిస్థితులను బట్టి చేస్తున్నారు. సేల్స్ తగ్గే పరిస్థితులు లేవు. ఎక్కడ ఉన్నా పరిగెత్తుకు వెళ్లిపోతారు. దీనిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ చేరుపల్లి సీతారాములుః గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ప్రజలపై భారాలు వేయకుండానే వనరుల సమీకరణ జరుగుతుందని చెప్పారు. నేను బడ్జెట్ ప్రసంగంలో చూసిన దాన్ని బట్టి ఘనుల పైన ఆదాయాలు పెంచుకునే ప్రయత్నాలు జరగలేదని అనిపించింది. అటువంటి ఆదాయం ఎందుకు పెంచకూడదు? వాట్ 12.5 శాతం నుండి 14.5 శాతం వరకు పెరిగింది. అంటే అన్ని వస్తువులు ఆటోమ్యాటిక్‌గా పెరిగాయి. అందులో బంగారం, వజ్రాల మీద ఒక శాతం మాత్రమే ఉంది. బంగారం, వజ్రాలపై ధర పెంచినా పరవాలేదు.

రా.7.10

బంగారం పెద్ద వాళ్లు ఖరీదు చేసేది. కార్లు ఇవన్నీ ఎట్లానో అట్లాంటిది బంగారం కూడా. దాని మీద చెప్పవలసిన అవసరం ఉంది. సామాన్య ప్రజలు వజ్రాలు, వైఢూర్యాలు ఎవరు కొంటారు? డబ్బులున్న వాళ్లు తప్ప. ప్రభుత్వ రంగ సంస్థల్ని పరిపుష్టం చేయడం ద్వారా వనరులను సంపాదించుకోవలసిన అవసరం ఉంది. అది ఆర్టీసీ గానీ, విద్యుత్తు గానీ ఇట్లాంటి ప్రభుత్వ రంగ సంస్థల పైన దృష్టి పెట్టి తగిన వనరులను సమీకరించు కోవలసిన అవసరం ఉంది. ఇంకొక విషయం అన్యాక్రాంతం అవుతున్న భూములే అమ్ముతున్నామని అంటున్నారు. కానీ అన్యాక్రాంతం అవుతున్నవే గాదు, ఆ పేరుతో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాల్సిన భూములను కూడా ఎందుకు అమ్మవలసిన పరిస్థితి వస్తున్నది? దాని మీద కూడా వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకు రావడానికి ప్రయత్నం జరుగుతున్నదని చెప్పారు. కానీ ఠక్కర్ అసలు అవసరం లేదన్నారని పత్రికల్లో ఒక వార్త వచ్చింది. అందుకని ఈ ప్రాణహిత, చేవెళ్లకు జాతీయ హోదా వస్తుందా? రాదా? దాని మీద కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు వివరణ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను. చేనేత కార్మికుల రుణ మాఫీ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన

విజ్ఞప్తి, చేనేత కార్మికుల రుణ మాఫీని అమలు చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. కోనేరు రంగారావు కమీషన్ రిపోర్టును అమలు చేస్తారా? లేదా? ఆ విషయాన్ని కూడా చెప్పండి. ఇందిరమ్మ ఇళ్లకు లక్ష రూపాయలు ఇవ్వవలసిన అవసరం ఉంది. అది కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (ఖమ్మం, నల్గొండ, వరంగల్) : అధ్యక్షా, నేను ఒకే ఒక్క విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రాదలచాను. మన వృద్ధి రేటు నిర్ణయించేటప్పుడు ప్రైమరీ ఎడ్యుకేషన్ ఒక పారామీటరు. మన ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి గత పది రోజుల నుంచి పత్రికల్లో ఎలాంటి దారుణమైన ఆర్టికల్స్ వస్తున్నాయో మీరు చూస్తున్నారు. కనీసం ఈ సంవత్సరం దీన్ని ఒక టార్గెట్‌గా తీసుకొని..... హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక సంవత్సరంలోనే వాళ్లు 99 శాతం తీసుకొని వచ్చారు. అదే మాదిరిగా ఈ రాష్ట్రంలో కూడా ప్రైమరీ ఎడ్యుకేషన్ మీ హయాంలో తీసుకొని రావడానికి ఏమన్నా ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. మోహన్‌రెడ్డి : సార్, ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఈ బడ్జెట్ సరిపోదు. దాన్ని పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా సిమ్స్, రిమ్స్, నిమ్స్‌ల్లో కూడా బడ్జెట్ పెంచితే ప్రజలందరికీ మంచి ఆరోగ్యం లభిస్తుంది. ఈ బడ్జెట్ బ్రహ్మాండంగా వుంది. నేను అభినందిస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా, కీర్తిశేషులు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు గత బడ్జెట్ ప్రసంగంలో ఎం.ఎల్.సీలు, ఎం.ఎల్.ఏలు అందరూ కోరిన మేరకు ఓల్డ్ ఎం.ఎల్.ఏ క్వార్టర్ ప్రెమిసెస్‌లో ఒక హాస్టల్ నెలకొల్పుతామని, తొందరలోనే దానికి ప్రారంభోత్సవానికి పునాది వేస్తామని చెప్పడం జరిగింది. తరువాత కౌన్సిల్ బిల్డింగుకి కూడా ఫౌండేషన్ వేస్తామని చెప్పారు. నేను ఈ కోరిక కోరితే గొంతెమ్మ కోరిక కోరానంటారేమో గానీ ఎలాగూ ధరలు కొంత పెరిగిన మాట వాస్తమని మనమందరం గమనించిన నేపథ్యంలో ఉద్యోగులకు కూడా పది లక్షల మందికి మేలు చేకూర్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకొని వచ్చారు. దాంట్లో భాగంగా ప్రజా ప్రతినిధులకు కూడా ఎలవెన్సులు పెంచే కార్యక్రమం ఈ బడ్జెట్‌లో పెట్టాలని కోరుతున్నాను. సభ అడాప్ట్ కాక ముందు కొంత మంది బయట ఉన్నారు. దాని మీద కూడా కీర్తిశేషులు రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.12000/- ఇస్తామన్నారు. దాని గురించి కూడా చెప్పాలి. తరువాత యూనివర్సిటీ నిధులు గతం కంటే పెంచారు, వాస్తవమే. కానీ రూ.5 కోట్లు, రూ.3 కోట్లు, రూ. 2 కోట్లు ఇవ్వడం వలన కేవలం జీతాలకే సరిపోతుంది తప్ప అభివృద్ధి కార్యక్రమాలకు, రీసెర్చ్ కార్యక్రమాలకు అది ఉపయోగం కాదు. ఉన్నత విద్యాశాఖకు కొంత నిధులు పెంచాలి. సిల్వర్ జూబ్లీ కళాశాల, కర్నూలులో 840 మంది పేద విద్యార్థులు దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చి చదువుతున్నారు. వాళ్లకు సబ్సిడీతో బియ్యం ఇవ్వడానికి రివైజ్డ్ బడ్జెట్‌లో అయినా పెట్టాలని కోరుతున్నాను. వారికి నెలకు 130 క్వింటాళ్లు బియ్యం కావాలి. దీన్ని దయచేసి ప్రత్యేకంగా గుర్తించాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY) : Mr. Chairman, Sir, through you I would like to know from the State Government that as to when the Chairmen for the A.P. State Wakf Board as well as to the Urdu Academy would be appointed because the Chairman of the Minority Commission is made in-charge of both these institutions. At the same time, I would like to know from the Government as to what measures are being taken-up to continue to provide 4% reservations to the economically and socially

backward muslim minorities when an order of the Government was struck down by the High Court of Andhra Pradesh recently. I honestly believe that the State Government would do its best to represent the case in Supreme Court of India. Further, I would like to know from the Government that as to whether there is any proposal to get the constitutional backing for a legislation to provide reservations to the muslim minorities so that it would become a reality. I thank you very much for having given me this opportunity to speak a few words on behalf of my party.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఇందులో రెండు విషయాలు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రాదలచాను. ఇందాక ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ రైతాంగం రెండు చోట్ల నుంచి వచ్చి రిప్రజెంట్ చేశారు, మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌కి కూడా కొనడం లేదని చెప్పారు. ఇక్కడ ఒక్క విషయం, వారికి తెలియంది మాత్రం కాదు. మన బడ్జెట్‌లో ఏమి చెప్పారంటే నేను చూసినంత వరకు చాలా భయంకరమైన మాటే అది, 40 లక్షల టన్నులు మనం ఫుడ్‌గ్రెయిన్స్ ప్రొడక్షన్ షార్ట్ ఫాల్ అవుతున్నామని చెప్పారు. అయినప్పటికీ ఎఫ్‌సిఐ వాళ్లు మార్కెట్‌లో ఇంకా ఫాస్ట్‌గా కొనుక్కోవలసిన అవసరం ఉంది. అదీ కాకుండా మళ్లీ మిల్లర్ల దగ్గరకు వెళ్లి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కూడా వాళ్లు కొనకుండా ఉంటారంటే, అటు ఎఫ్‌సిఐ నేరుగా వెళ్లకుండా మిల్లర్ల దగ్గరకు వెళ్లేటట్లు చేసి ఇద్దర్నీ కలిపి ఇక్కడ మోసం చేస్తున్న ఆనవాయితీ ఎప్పటి నుంచో ఉంది. దాన్ని తప్పించడానికి అవకాశం ఉంది కాబట్టి ఎఫ్‌సిఐ డైరెక్ట్‌గా రైతులకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చి కొనేటట్లు, మిల్లర్ల చేతికి వెళ్లకుండా ఉండేటట్లు తమరు సీరియస్ డైరెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

రెండవ విషయం ప్రాజెక్టులకి సంబంధించి ఇందాక మీరు రూ.3000 కోట్లు రోడ్ల కొరకు తీసుకొన్నామని చెప్పారు. చాలా సంతోషం. దాన్ని నేనేమీ తప్పు పట్టడం లేదు. మనకు ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో, మీ ఇష్టమొచ్చిన ప్రాజెక్టులు, నేనేమీ ఫలానా ప్రాజెక్టులని అనడం లేదు. రోడ్ల కొరకు మనం పెద్ద పెద్ద హైవేలను వేస్తున్నాం, అట్లాగే 2, 3 ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి బరువు తగ్గడానికి...... వాళ్లు భూములు ఎవరైతే రేపొద్దున సాగు చేసుకుంటారో వాళ్లకు వం ద రూపాయలో, రెండొందల రూపాయలో వాళ్లకూ ట్యాక్సు వేయవచ్చు. అట్లాగే మనం టోల్‌గేట్లు ఇస్తాం. ఈ రకంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు ఒకటో, రెండో మీ ఇష్టమొచ్చిన వాటికి ఏదైనా ఇచ్చి షార్ట్ టర్మ్‌లో అది ప్రొడక్షన్‌లోకి వస్తే తప్ప ఇండియాలో ఫుడ్‌గ్రెయిన్స్ ప్రాబ్లమ్ మనం తట్టుకోవడం కష్టము. ఇది మన్ మోహన్ సింగ్ గారు, ప్రణబ్ ముఖర్జీ గారు చెబుతున్నారు. కాబట్టి మనం ఇప్పుడు వీలయినంత తొందరగా ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడం అవసరం. కాబట్టి మీరు కొత్త ప్లాన్‌లోకి వెళ్లడం అవసరం అని మనవి చేస్తున్నాను.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, వెంకట్రావు గారు రెండు సూచనలు చేశారు. ఎఫ్‌సిఐ మార్కెట్‌లోకి ఎంటర్ అయ్యి డైరెక్ట్‌గా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేటట్లుగా ఏర్పాటు చేయమని. అదే విషయం నిన్న సివిల్ సప్లైస్ మంత్రి కృష్ణారావు గారికి చెప్పాను. కలెక్టర్లతో మాట్లాడాను. కమీషనర్ ఆఫ్ సివిల్ సప్లైస్‌తో మాట్లాడాను. అది ఒక ఫార్మేట్‌తో తయారయ్యింది. వాళ్లు మార్కెట్‌లో పర్చేస్ సెంటర్లు ఓపెన్ చేసి రైతు ఎవరు కైనా మిని మమ్ సపోర్ట్ ప్రైస్ కన్నా తక్కువకు అమ్మే పరిస్థితి రాకుండా చేయవలసిన అవసరం ఉంది.

రా. 7.20

ఇది ఒక్కటే కాకుండా, ఇన్‌సిడెంటల్‌గా చెరకు రైతులు కూడా రావడం జరిగింది. వారు కూడా ఈ సంవత్సరం పంచదార ధర పెరిగింది కానీ, చెరకు పంటకు ఇచ్చేటువంటి మద్దతు ధర పెరగడం లేదని, కొన్ని కంపెనీల వాళ్లు చెరకు రైతులకు సహకరించడంలేదనే ఆరోపణలు కూడా చేశారు. అందుకని, ఆయా కంపెనీ వాళ్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడానికి కృష్ణా జిల్లా మంత్రివర్యులు శ్రీ పార్థసారధి గారు కృషిచేస్తున్నారు. సుబాబుల్ గురించి ఆయిదుగురు మంత్రులతో కూడిన ఒక సబ్ కమిటీని వేసే ఆలోచనలో ఉన్నాము. రైతులకు, పేదవాళ్లకు సంబంధించిన సమస్యలు ఏవైనా ప్రభుత్వం దృష్టికి వస్తే వాటి గురించి ఆలోచించి తగు పరిష్కారం చేయడం ప్రభుత్వ కర్తవ్యం. ఆ కర్తవ్యాన్ని మేము నిర్వహిస్తున్నామని సభాముఖంగా తెలియచేస్తున్నాను. ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు ముస్లిమ్ మైనారిటీ గురించి Special Leave Petition (SLP) ని బలోపేతం చేయుటకు, దానికి సపోర్టింగ్‌గా ఒక లెజిస్లేషన్ ను తీసుకువస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. నాకు తెలిసినంతవరకు మనం చేసే లెజిస్లేషన్ వల్ల ఆ సపోర్టు రాదు. ఇదివరలో మనం చేసిన ప్రయత్నాలను లోయర్ హౌస్‌లో నేను వివరించాను. మేము ఎస్ఎల్పి ఫైల్ చెయ్యడానికి ఢిల్లీ లో సొలిసిటర్ జనరల్‌తోనే కాకుండా పరాశరన్ ను ప్రత్యేకంగా ఎంగేజ్ చెయ్యమని పెద్దలు సలహా ఇచ్చారు. నేను స్వయంగా మాట్లాడి వారిని ఒప్పించడం జరిగింది. All attempts have been made with all sincerity.

(సభ్యుల హర్షధ్వానాలు)

వక్ఫ్ బోర్డుకు సంబంధించినంతవరకు సంబంధిత మంత్రిగారితో చెప్పడం జరిగింది. ఉదయం కూడా వారు నాతో మాట్లాడడం జరిగింది. వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఛైర్మన్ అపాయింట్‌మెంట్ మీద ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుంది. హజ్ కమిటీ విషయం కూడ పెండింగ్‌లో ఉన్నదని చెప్పడం జరిగింది. హజ్ కమిటీ జాతీయ స్థాయిలో ఉంటుంది. అందుకు రాష్ట్రం నుండి ఒక ప్రతినిధి వెళ్లాలి. అది లేకపోతే మన పార్టిసిపేషన్ ఉండదని కూడా నేను చెప్పాను. దానిని కూడా త్వరలో అటెండ్ కావడం జరుగుతుంది.

యూనివర్శిటీలకు సంబంధించినంతవరకూ ఆర్థికపరంగా చాలా ఒత్తిడులు ఉన్నాయి. దేనికి ఎంత కావాలో ప్రొవైడ్ చేసే ఆర్థికవెసులు బాటు ప్రస్తుతం మనదగ్గర లేదు. ఉన్నదాంట్లోనే best of our ability provide చేస్తూ as and when income goes up అదనంగా ఫండ్స్‌ని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. కొత్తగా చేపట్టిన యూనివర్శిటీలకు బిల్డింగ్స్‌లేవు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ కూడా తన పదవీ కాలంలో 16 యూనివర్శిటీలు పెట్టినవాళ్ల పేర్లు నేను ఇంతవరకూ వినలేదు. రాజశేఖరరెడ్డిగారు చాలా ధైర్యంగా ఈ పనిని మొదలు పెట్టారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

అయితే, వీటికి కావలసినటువంటి పూర్తి స్వరూపం తీసుకురావడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. ప్రభుత్వం ఉన్నంతలో మొదట విడతగా ప్రతి యూనివర్శిటీకి రెండు కోట్ల రూపాయలను ప్రొవైడ్ చేస్తున్నాము. ఇది కాకుండా తదుపరి మరికొంత మొత్తాన్ని సర్దే ప్రయత్నం చేస్తాము. ఇప్పుడు భారత ప్రభుత్వ సహకారంతో అమలు చేస్తున్న స్కీములు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యంగా ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత నివ్వాలని పెద్దలు చుక్కా రామయ్య గారు చెప్పారు. అక్షరాస్యతా శాతాన్ని పెంచుటకుగాను మన రాష్ట్రంలో "సర్వశిక్షా అభియాన్", "కస్తూరిబా బాలికా యోజన" తదితర ప్రోగ్రాముల ద్వారా మనం ప్రయత్నం

చేస్తున్నాము. వీటికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయగలిగినంత మేరకు వాటి ప్రాధాన్యతను గుర్తించి తగు ఏర్పాటు చేస్తుందని మనవి చేస్తున్నాను.

ప్రాణహిత-చేవెళ్ల గురించి గౌ. సభ్యులు చేరుపల్లి సీతారామయ్య గారు మాట్లాడారు. దీని గురించి ప్రధానమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ ప్రాజెక్టుగా అర్హత సంపాదించుకునేందుకు కావలసిన క్లియరెన్స్‌లు ఎప్పుడో అయ్యాయి. అది కొంచెం అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నది. ప్రాణహిత-చేవెళ్లకు సంబంధించినంతవరకు, ఆ ప్రయత్నాన్ని డా. వై.యస్.రాజశేఖరరెడ్డిగారే మొదలు పెట్టారు. దానిని కూడా జాతీయప్రాజెక్టుగా గుర్తించినట్లైతే రాష్ట్ర ప్రభుత్వానికి కొంచెం వెసులుబాటు కలుగుతుందని కూడా చెప్పడం జరిగింది. ఇదొక్కటే కాదు, దేవాదుల తదితర ప్రాజెక్టుల గురించి కూడా అడుగుతున్నాము. ఏదేమైనా, అల్టిమేట్‌గా ఇవ్వవలసింది వాళ్లు. వాళ్లు మనకు ఫేవరబుల్‌గానే ఉన్నారు. అంతవరకూ మాత్రం చెప్పగలను. దీనికి in-principle clearance ముందుగా రావాలి. ఆ క్లియరెన్స్ ఒకటి రెండు మాసాలలో తప్పకుండా వస్తుందని అనుకొంటున్నాము.

(సభ్యుల హర్షధ్వానాలు)

బంగారానికి సంబంధించినంతవరకు వ్యాట్ అనేది – Gold is a high value item. ఇది సాధారణ ప్రజానీకానికి ఎఫెక్ట్ అయ్యేది కాదు. special rate of 1 % - దేశం మొత్తం మీద అన్నిరాష్ట్రాలలో కూడా బంగారం ఎక్కువ ఖరీదు కాబట్టి దీని మీద 1 శాతం ఉన్నది. More over, common man uses it as a small saving. పాత రోజులనుండీ కూడా సామాన్యులెవరైనా కాస్త వెసులుబాటు ఉంటే ఒక వెండి కాయిన్ గానీ, బంగారం వస్తువుగానీ కొని దాచిపెట్టుకునేవారు. మినరల్ మైన్స్ ద్వారా ఆదాయం రాబట్టుకోవచ్చునని ఇంతకుముందు మన మిత్రులు చెప్పారు. అయితే, ఇది భారతప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. మినరల్ రేషియా మనం ఫిక్స్ చేసేది కాదు. కానీ మైనర్ మినరల్ రేషియో మన రాష్ట్రంలోనే ఫిక్స్ చేసుకుంటాము. వీటికి సంబంధించినంతవరకు మన తరఫున కృషి చేస్తున్నాము. ఇంకా ఆదాయం పెంచుకునే మార్గాలుంటే తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. చేనేత రంగానికి సంబంధించిన రుణాల మాఫీ 2009-10 సంవత్సరానికే కాకుండా 2010-11 లో ఇవ్వడానికి తగు చర్యలు తీసుకుంటున్నాము. అందుకు సంబంధించిన కాబినెట్ సబ్‌కమిటీ ఒకటి రెండు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. I think they are coming out with some formula. సుబ్బారెడ్డి గారు ఒకటి రెండు అంశాలు చెప్పడం జరిగింది. కౌన్సిల్ బిల్డింగ్ మరొకటి కట్టడం గురించి చెప్పారు. ఆలోచన అయితే ఉన్నది. కౌన్సిల్ ఒక్కటే కాకుండా శాసనసభ, శాసనమండలి రెండూ కలిపి సెంట్రల్ కాంప్లెక్స్ వచ్చే విధంగా ఇదివరలోనే, డా. వై.యస్. రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడే ఒక ఆలోచన చేయడం జరిగింది.

శ్రీ పొట్ల నాగేశ్వరరావు : (మైక్ లేదు) తమరు తమిళనాడు రాష్ట్రంలో అసెంబ్లీ భవనం చూసి వచ్చిన తరువాత ప్లాన్ చేసుకుంటే బాగుంటుంది సార్. A new building for the State Assembly is going to be inaugurated shortly.

డా. కె. రోశయ్య : మంచి సలహా, బహుశ మీరు పార్లమెంట్ కూడా చూసి ఉండవచ్చు. అక్కడ బిల్డింగ్ కూడా బాగుంది.

(సభ్యుల నవ్వులు)

సార్, సుబ్బారెడ్డిగారు కౌన్సిల్ బిల్డింగ్ గురించి అడిగారు – let us wait for sometime. మన రాష్ట్రంలో ప్రస్తుతం ఇన్ని ప్రోగ్రాములు పెట్టుకొని కౌన్సిల్ బిల్డింగ్ విషయమై వెంటనే చేయడం అంటే కష్టం. హాస్టళ్లకు సంబంధించినంతవరకు దాడి వీరభద్రరావుగారు తదితరులు అడిగిన విషయం సహేతుకమైనది. నేను ఒప్పుకుంటాను. దానికి కావలసినటువంటి శంకుస్థాపన కార్యక్రమాలను త్వరలోనే, వీలైతే ఈ సమావేశాలు ముగిసేలోపే ప్రారంభించడం జరుగుతుంది.

(సభ్యుల హర్షధ్వానాలు)

మిగతా జీతభత్యాల విషయాలపై మాట్లాడడానికి ఇప్పుడు సమయం కాదు.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Thursday, the 18th day of March, 2010.

(The House then adjourned at 7.29 p.m. to meet again at 10.00 a.m. on Thursday, the 18th day of March, 2010).